# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,149 | పేజీలు -12 | శనివారం - 28 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

**విలేకరులు కావలెను**

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094




## భద్రాచలం ఆలయాన్ని మూడు దశల్లో విస్తరించాలి

- ★ పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు
- ★ భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన
- ★ మొత్తం రూ.586 కోట్లతో ప్రణాళికలు సిద్ధం
- ★ తొలి దశలో రూ.351 కోట్లతో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి శ్రీరామనవమి రోజునే భూమిపూజ
- ★ శ్రీరామనవమి నాడు పాలకులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం గోల్కొండ నవాబుల కాలం నుంచి వస్తున్న ఆనవాయితీ

హైదరాబాద్: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. సంప్రదాయం ప్రకారం స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మిగతా.. 2లో


# సీఎస్ఆర్ నిధులపై ప్రత్యేక పాలసీ

## ప్రత్యేక తెలంగాణ సీఎస్ఆర్ పోర్టల్ రూపొందించాలి

- సీఎస్ఆర్ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజోపయోగ కార్యక్రమాలు చేపడుతున్న సంస్థలను ప్రభుత్వం తరపున అభినందించాలి
- రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఈ అభినందన ఉత్సవాన్ని నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి
- సమీకరణ, సమర్థ వినియోగమే లక్ష్యం
- ఉత్తమ కార్పొరేట్ సంస్థలకు ఏటా సత్కారం



హైదరాబాద్: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధుల సమీకరణతో పాటు వాటి సమర్థ వినియోగానికి ప్రత్యేక పాలసీ రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎస్ఆర్ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజోపయోగ కార్యక్రమాలు చేపడుతున్న సంస్థలను ప్రభుత్వం తరపున అభినందించాలని సూచించారు. ప్రతి ఏడాది అత్యుత్తమ భాగస్వామ్యం చూపిన సంస్థల ప్రతినిధులను సత్కరించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని, రాష్ట్ర ఆవిర్భావ వేడుకల మిగతా.. 2లో



## రాజకీయాలకు బ్రేక్.. ఆటల బరిలోకి తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

- రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం 'లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్2026'
- ఈ నెల 28, 29 తేదీల్లో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం వేదికగా ఈ క్రీడా పోటీలు
- రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు
- క్రీడలతో పాటు రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఘనంగా ఏర్పాటు

## ముహూర్తం ఫిక్స్.. ఏప్రిల్ 25న కవిత కొత్త పార్టీ

అదే రోజు పార్టీ పేరు జెండాను ప్రకటిస్తాం



నిజామాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు. "యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లు మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారు" అని అన్నారు.

## "మేమిద్దరం పనులు చక్కబెట్టగల నాయకులం"

ఇరు దేశాల మధ్య సంబంధాలు భవిష్యత్తులో మరింత బలపడతాయి


"భారత్‌తో మా అద్భుతమైన సంబంధం రాబోయే కాలంలో మరింత పటిష్ఠమవుతుంది



ఢిల్లీ: పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. "మేమిద్దరం పనులు చక్కబెట్టగల నాయకులం" అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియాలో మిగతా.. 2లో

## బాలరాముడి నుదుటిపై 'సూర్య తిలకం'

అయోధ్య రామమందిరంలో శ్రీరామనవమి వేడుకలు వైభవోపేతంగా జరిగాయి



సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు

ఢిల్లీ: అయోధ్య రామమందిరంలో శ్రీరామనవమి వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. నూతన ఆలయ ప్రతిష్ఠాపన తర్వాత ఇది రెండవ శ్రీరామనవమి కాగా, ఈ ఉత్సవాల్లో

## భగ్గుమంటున్న ఎండలు..

### 41 మండలాలకు వడగాలుల హెచ్చరిక

- మార్చి నెల ముగియకముందే భానుడు భగభగ
- రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) పలు ప్రాంతాలకు వడగాలుల హెచ్చరిక జారీ
- రాష్ట్రంలోని 9 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 32 మండలాల్లో సాధారణ వడగాలులు వీచే అవకాశం
- కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత ఒక్కసారిగా పెరుగుతోంది. మార్చి నెల ముగియకముందే భానుడు భగభగమంటున్నాడు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ మిగతా.. 2లో

## అమరావతిలో దేశంలోనే తొలి 'ఏఐ ప్లస్' క్యాంపస్‌ను బిట్స్ పిలానీ

- విద్యా రాజధానిగా అమరావతి.. తరలివస్తున్న దిగ్గజ సంస్థలు
- దేశంలోనే ఒక ప్రధాన విద్యా కేంద్రంగా (ఎడ్యుకేషనల్ హబ్) శరవేగంగా రూపుదిద్దుకుంటోంది
- రూ.1,000 కోట్ల పెట్టుబడితో, 7,000 మంది విద్యార్థుల సామర్థ్యంతో ఈ క్యాంపస్ నిర్మాణం
- నీరుకొండలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కేవలం పరిపాలనా నగరంగానే కాకుండా, దేశంలోనే ఒక ప్రధాన విద్యా కేంద్రంగా (ఎడ్యుకేషనల్ హబ్) శరవేగంగా రూపుదిద్దుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవ, పక్కా ప్రణాళికతో మిగతా.. 2లో

## నేపాల్ నూతన ప్రధానమంత్రికి భారత ప్రధాని మోదీ శుభాకాంక్షలు



2లో

ఇరు దేశాల మధ్య స్నేహబంధాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు ఆయనతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటన

"నేపాల్ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన బాలెన్ షాకు హృదయపూర్వక అభినందనలు




2లో

## అంతర్జాతీయ ఉద్రిక్తతలు.. భగ్గుమన్న బంగారం, వెండి ధరలు

- సురక్షితమైన పెట్టుబడిగా భావించే పసిడికి డిమాండ్ పెరగడంతో రేట్లు ఆకాశాన్నంటాయి
- మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఏప్రిల్ 2 గోల్డ్ ఫ్యూచర్స్ ధర ఏకంగా 2.27శాతం పెరిగి, ఇంట్రాడేలో 10 గ్రాములకు రూ. 1,42,660 గరిష్ట స్థాయిని తాకింది

## గుజరాత్ తీరానికి 'జగ్ వసంత్'.. 42 వేల టన్నుల గ్యాస్‌తో రాక




- 'జగ్ వసంత్' అనే పేరు గల ఈ నౌక, 42,000 టన్నుల ద్రవీకృత పెట్రోలియం గ్యాస్
- హర్మూజ్ జలసంధి మూసివేత భయాల నడుమ ఈ నౌక తన ప్రయాణ మార్గంలో ప్రత్యేక జాగ్రత్తలు
- సంప్రదాయ మార్గానికి బదులుగా ఖేష్మ్-లారక్ ఛానెల్ ద్వారా హర్మూజ్ జలసంధిని దాటింది

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ భారత్‌కు మరో ఎల్పీజీ ట్యాంకర్ సురక్షితంగా చేరుకుంది. 'జగ్ వసంత్' అనే పేరు గల ఈ నౌక, 42,000 టన్నుల ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ తో శుక్రవారం గుజరాత్‌లోని కాండ్లా ఓడరేవుకు వచ్చింది. హర్మూజ్ జలసంధి మూసివేత భయాల నడుమ మిగతా.. 2లో

# బతుకులు బుగ్గి

## డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం

- ★ మార్కాపురం శివారులో టిప్పర్‌ను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు
- ★ ఐదు నెలల పసికందు సహా 14 మంది సజీవ దహనం
- ★ 29 మందికి గాయాలు
- ★ గుర్తుపట్టలేనంతగా కాలిపోయిన మృతదేహాలు
- ★ రోడ్డు మూలమలుపులో మృత్యువు మాటేసింది
- ★ బస్సు డ్రైవర్‌కు లేన్ సెన్స్ లేకపోవటం, రోడ్డు మార్కింగ్‌లపైన అవగాహన కొరవడటం కూడా ప్రమాదానికి కారణం



అమరావతి: వారంతా ఉపాధి కోసం పొట్ట చేతపట్టుకుని వెళ్లారు. శ్రీరామనవమి పండగ ఉందని సొంతూళ్లకు బయల్దేరారు. మరో రెండు గంటల్లో గమ్యస్థానం చేరిపోయేవారే.. అంతలో ఉన్నట్టుండి పెద్ద శబ్దం.. మంటలు.. పొగ.. మిగతా.. 2లో

### ఇరాన్ నుంచి మాకు గిఫ్ట్ వచ్చింది...
## 10 చమురు ట్యాంకర్లను పంపించింది

ఢిల్లీ: ఇరాన్ నుంచి తమకు పెద్ద గిఫ్ట్ వచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్ 10 చమురు ట్యాంకర్లను పంపించిందని ఆయన తెలిపారు. హర్మూజ్ జలసంధి గుండా వీటిని పంపించిందని ఆయన పేర్కొన్నారు. ఈ జలసంధి వద్ద ఇరాన్ ఎలాంటి టోల్ ఛార్జీని వసూలు చేయలేదని అన్నారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతున్నట్లు తెలిపారు. హర్మూజ్ మీదుగా వస్తున్న ఆయా ట్యాంకర్లపై పాకిస్థాన్ జెండాలు ఉన్నట్లు వెల్లడించారు. పశ్చిమాసియాను స్వాధీనం చేసుకోవాలని ఇరాన్ భావించిందని, కానీ తాము అడుగుపెట్టేసరికి వారికి కష్టంగా మారిందని ట్రంప్ అన్నారు. ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఒమన్ దేశాలను ఇరాన్ లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. పశ్చిమాసియాను స్వాధీనం చేసుకోవడానికి ఇరాన్ వద్ద పక్కా ప్రణాళిక ఉందని పేర్కొన్నారు. అందుకే ఆ దేశాల పైకి క్షిపణులను ప్రయోగించిందని అభిప్రాయపడ్డారు. గల్ఫ్ దేశాల పైకి ఇరాన్ ప్రయోగించిన క్షిపణుల్లో కొన్ని యుద్ధం ప్రారంభానికి చాలాకాలం ముందే గురిపెట్టి ఉన్నాయని ట్రంప్ అన్నారు. ఆయుధాలను లోడ్ చేసి దాడులకు సిద్ధంగా ఉంచిందని ఆరోపించారు. అయితే అమెరికా దాడి నేపథ్యంలో అంతా నిర్వీర్యమైందని అన్నారు.

ఒప్పందం కుదిరే అవకాశాలు ఉన్నాయి

ఇరాన్, అమెరికా మధ్య ఒప్పందం కుదిరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని ట్రంప్ ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ అన్నారు. యుద్ధాన్ని నిలిపివేసేందుకు రూపొందించిన పదిహేను పాయింట్ల ప్రణాళికను ఇరాన్ ముందు ఉంచినట్లు అమెరికా వెల్లడించింది. ఒప్పందం కుదురుతుందని, ఉద్రిక్తతలు తగ్గుతాయని స్టీవ్ విట్కాఫ్ అభిప్రాయపడ్డారు.

### ఆ తగ్గింపు కంపెనీలకే... వినియోగదారులకు కాదు
## చమురు ధరలపై స్పష్టత ఇచ్చిన కేంద్రం

ఢిల్లీ: వాహనదారులకు పెట్రోల్, డీజిల్ ధరల విషయంలో ఎలాంటి ఊరట లభించలేదు. పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. అయితే, ఈ తగ్గింపు ప్రయోజనం వినియోగదారులకు చేరదని, రిటైల్ ధరలు యథాతథంగా కొనసాగుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు ఎదుర్కొంటున్న భారీ నష్టాలను భర్తీ చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుత అంతర్జాతీయ ధరల ప్రకారం, ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం వంటి సంస్థలు లీటర్ పెట్రోల్‌పై సుమారు రూ. 26, లీటర్ డీజిల్‌పై రూ. 81.90 చొప్పున నష్టపోతున్నాయి. ఈ కంపెనీలు రోజుకు మొత్తంగా రూ. 2,400 కోట్ల నష్టాన్ని భరిస్తున్నాయని మంత్రిత్వ శాఖ వివరించింది. తాజాగా తగ్గించిన రూ.10 ఎక్సైజ్ సుంకం ఈ నష్టాల్లో కొంత భాగాన్ని భర్తీ చేస్తుందని, దీనివల్ల సరఫరాకు అంతరాయం కలగకుండా చూసుకోవచ్చని పేర్కొంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా గత నెల రోజుల్లోనే అంతర్జాతీయంగా ముడి చమురు ధర బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి 122 డాలర్లకు (దాదాపు 75 శాతం పెరుగుదల) పెరిగిందని ప్రభుత్వం తెలిపింది. ప్రపంచంలోని అనేక దేశాల్లో ఇంధన ధరలు 20 శాతం నుంచి 50 శాతం వరకు పెరిగినా, భారత్‌లో మాత్రం ధరలను స్థిరంగా ఉంచామని పేర్కొంది. సామాన్య పౌరులను కాపాడేందుకే ప్రధాని మోదీ ప్రభుత్వ ఆదాయాన్ని వదులుకుని ఈ నిర్ణయం తీసుకున్నారని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు. ఇదే సమయంలో, డీజిల్ ఎగుమతులపై ప్రభుత్వం కొత్తగా సుంకాన్ని విధించింది. అంతర్జాతీయంగా ధరలు పెరిగిన నేపథ్యంలో, ఎగుమతులను నిరుత్సాహపరిచి, దేశీయ అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ప్రపంచ ఇంధన పరిస్థితిని నిశితంగా గమనిస్తూ, వినియోగదారులకు సరఫరా, ధరల స్థిరత్వాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కేంద్రం హామీ ఇచ్చింది.

## నేపాల్ నూతన ప్రధానమంత్రికి భారత ప్రధాని మోదీ శుభాకాంక్షలు

ఢిల్లీ: నేపాల్ నూతన ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రముఖ ర్యాప్ గాయకుడు బాలెన్ షాకు (బాలేంద్ర షా) భారత ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఇరు దేశాల మధ్య స్నేహబంధాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు ఆయనతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఈ మేరకు మోదీ 'ఎక్స్' వేదికగా తన సందేశాన్ని పంచుకున్నారు. "నేపాల్ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన బాలెన్ షాకు హృదయపూర్వక అభినందనలు. మీ నాయకత్వంపై నేపాల్ ప్రజలు ఉంచిన నమ్మకానికి ఈ నియామకం నిదర్శనం. ఇరు దేశాల ప్రజల పరస్పర ప్రయోజనాల కోసం భారత్-నేపాల్ స్నేహాన్ని, సహకారాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు మీతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నాను" అని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం నేపాల్ నూతన ప్రధానిగా రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ (ఆర్ఎస్‌పీ) పార్లమెంటరీ పార్టీ నేత బాలెన్ షా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 76(1) ప్రకారం బాలెన్ షాను ఆ పదవిలో నియమించినట్లు నేపాల్ అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్ఎస్‌పీ దాదాపు మూడింట రెండొంతుల మెజారిటీతో ప్రభంజనం సృష్టించిన విషయం తెలిసిందే. సమావేశంలో బాలెన్ షాను తమ పార్లమెంటరీ పార్టీ నేతగా ఆర్ఎస్‌పీ ఎన్నుకుంది. దీంతో ఆయన దేశ 47వ ప్రధాని అయ్యేందుకు మార్గం సుగమమైంది. కేవలం 35 ఏళ్ల వయసున్న బాలెన్, నేపాల్ చరిత్రలోనే అత్యంత పిన్న వయస్కులైన ప్రధానులలో ఒకరిగా నిలిచారు. ఈ ఎన్నికల్లో గెలిచిన అధిక శాతం చట్టసభ సభ్యులు యువతరం వారే కావడం నేపాల్ రాజకీయాల్లో తరాల మార్పునకు సంకేతంగా నిలుస్తోంది. గత ఏడాది డిసెంబర్ 28న జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించిన బాలెన్, యువతలో విపరీతమైన ఆదరణ పొందారు. మార్చి 5న జరిగిన ఎన్నికల్లో, ఆర్ఎస్‌పీ ఆయనను ప్రధాని అభ్యర్థిగా ప్రకటించి ప్రచారం చేయగా, 275 స్థానాలున్న ప్రతినిధుల సభలో 182 సీట్లు గెలుచుకుని సంచలనం సృష్టించింది. తూర్పు నేపాల్‌లోని ఝూపా-5 నియోజకవర్గంలో మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీపై బాలెన్ షా భారీ మెజారిటీతో గెలుపొందారు. ఓలీకి 18,734 ఓట్లు రాగా, షాకు 68,348 ఓట్లు లభించాయి. 1991 తర్వాత నేపాల్ పార్లమెంట్ ఎన్నికల చరిత్రలో ఒక అభ్యర్థికి లభించిన అత్యధిక ఓట్లు ఇవే కావడం విశేషం. బాలెన్ షా 2022లో ఖాట్మండు మేయర్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1990 ఏప్రిల్ 27న ఖాట్మండులో జన్మించిన ఆయన, భారత్‌లోని విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్సిటీ నుంచి స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందారు. తన హుషారైన ర్యాప్ గీతాలతో యువతలో పాప్యులారిటీ సంపాదించుకున్నారు.

## గుజరాత్‌లో క్షేత్రస్థాయి నుంచే అవినీతిని ఊడ్చేస్తాం

ఢిల్లీ: గుజరాత్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధికారంలోకి వస్తే క్షేత్రస్థాయి నుంచే అవినీతిని పూర్తిగా నిర్మూలిస్తామని ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ కుమ్మక్కై రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఇప్పటివరకు గుజరాత్ ప్రజలకు సరైన ప్రత్యామ్నాయం లేదని, ఇప్పుడు ఆప్ రూపంలో అది అందుబాటులోకి వచ్చిందని కేజ్రీవాల్ అన్నారు. "ఈసారి చీపురు (ఆప్ గుర్తు) ఉపయోగించి పాత రాజకీయ వ్యవస్థను ఊడ్చివేయాలి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలు ఇంకా ఖరారు కాలేదు. స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌తో కలిసి కేజ్రీవాల్ మూడు రోజుల గుజరాత్ పర్యటనలో ఉన్నారు. గురువారం సౌరాష్ట్ర ప్రాంతంలోని లాల్‌పూర్‌లో జరిగిన 'విజయ్ విశ్వాస్ సభ'లో ఆయన ప్రసంగించారు. పంజాబ్‌లో తమ ప్రభుత్వం ప్రతి మహిళకు నెలకు రూ. 1,000, ప్రతి కుటుంబానికి రూ. 10 లక్షల బీమా, ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తోందని, గుజరాత్‌లోనూ వీటిని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో పంజాబ్‌లో కాంగ్రెస్, అకాలీదళ్-బీజేపీ కూటముల పాలనకు చరమగీతం పాడి ప్రజలు ఆప్‌కు 117 స్థానాలకు గాను 92 సీట్లు కట్టబెట్టారని గుర్తుచేశారు. అదేవిధంగా గుజరాత్‌లో రాబోయే పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో తమకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గెలిచిన వెంటనే క్షేత్రస్థాయి నుంచి అవినీతిపై పోరాటం మొదలుపెడతామని పునరుద్ఘాటించారు.

## అమరావతిలో దేశంలోనే తొలి 'ఏఐ ప్లస్' క్యాంపస్‌ను బిట్స్ పిలానీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కేవలం పరిపాలనా నగరంగానే కాకుండా, దేశంలోనే ఒక ప్రధాన విద్యా కేంద్రంగా (ఎడ్యుకేషనల్ హబ్) శరవేగంగా రూపుదిద్దుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవ, పక్కా ప్రణాళికతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన పలు ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు అమరావతిని తమ గమ్యస్థానంగా ఎంచుకుంటున్నాయి. దీంతో రాజధాని ప్రాంతం సకల చదువుల కూడలిగా కొత్త శోభను సంతరించుకుంటోంది. ఇప్పటికే వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్-ఏపీ), ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, అమృత యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడీ) వంటి సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. ఈ సంస్థల విస్తరణకు కూడా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంది. ఇటీవల నీరుకొండలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడం ఇందుకు నిదర్శనం. ఈ క్రమంలోనే దేశంలోని ప్రముఖ విద్యాసంస్థలైన బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్ పిలానీ), ఎక్స్ఎల్ఆర్ఐ జేవియర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ వంటి దిగ్గజాలు అమరావతిలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాయి. దేశంలోనే తొలి 'ఏఐ ప్లస్' క్యాంపస్‌ను బిట్స్ పిలానీ ఇక్కడ నిర్మిస్తోంది. రూ.1,000 కోట్ల పెట్టుబడితో, 7,000 మంది విద్యార్థుల సామర్థ్యంతో ఈ క్యాంపస్ నిర్మాణం జరుగుతోంది. అలాగే, జంషెడ్‌పూర్, ఢిల్లీ తర్వాత దేశంలో మూడో క్యాంపస్‌ను ఎక్స్ఎల్ఆర్ఐ అమరావతిలో ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం సీఆర్డీఏతో ఒప్పందం కూడా కుదిరింది. విశ్వవిద్యాలయాలతో పాటు పాఠశాల విద్యకు కూడా అమరావతిని కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయి. చిన్మయ విద్యాలయం, కేంద్రీయ విద్యాలయం, డీఏవీ గ్రూప్ ఆధ్వర్యంలో రైతు విద్యాలయం సహా పలు అంతర్జాతీయ పాఠశాలలు తమ క్యాంపస్‌లను ఇక్కడ ఏర్పాటు చేయనున్నాయి. విద్యాసంస్థల ఏర్పాటు కోసం ఏపీసీఆర్డీఏ ఇప్పటికే 18 సంస్థలకు 838 ఎకరాలకు పైగా భూమిని కేటాయించింది. ఈ పరిణామాలతో అమరావతి భవిష్యత్తులో దేశ విద్యాపటంలో కీలక స్థానాన్ని అందుకోనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# బతుకులు బుగ్గి

మొదటి పేజి తరువాయి

అంతలో ఉన్నట్టుండి పెద్ద శబ్దం.. మంటలు.. పొగ.. చేతనైన వాళ్లు అద్దాలు పగలగొట్టి కిందకి దూకేశారు. ఈలోపే అగ్నికీలలు చుట్టుముట్టాయి.. 14 నిండుప్రాణాలు బుగ్గయిపోయాయి!! తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కలిగిరికి వెళ్తున్న హరికృష్ణ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు... మార్కాపురం శివారు రాయవరం వద్ద ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొనడంతో మంటలు చెలరేగి 14 మంది సజీవ దహనమయ్యారు. వీరిలో ఆరుగురు మహిళలు, ఐదు నెలల చిన్నారి ఉన్నాడు. డ్రైవర్ సహా 29 మందికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన 14 మందిని ఒంగోలు జీజీహెచ్‌కి తరలించారు. వేకువజామున 5.40 గంటల సమయంలో ఈ ఘోరం చోటుచేసుకుంది.

రోడ్డు మూలమలుపులో మృత్యువు మాటేసింది. ఎదురుగా వస్తున్న టిప్పర్ మీదకు ట్రావెల్స్ బస్సు దూసుకెళ్లింది. నేరుగా టిప్పర్ డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. అదే సమయంలో బస్సు బ్యాటరీ పేలిపోయింది. వెరసి 14 జీవితాలు నిలువునా బుగ్గైపోయాయి. హరికృష్ణ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం, తప్పిదాలే ఈ ఘోర ప్రమాదానికి కారణమయ్యాయని అగ్నిమాపక, పోలీసు శాఖలు కూడా ప్రాథమికంగా తేల్చాయి. ఘటనా స్థలంలో 'ఎస్' ఆకారంలో మలుపు ఉందని.. అలాంటిచోట అతివేగంగా బస్సు నడుపుతూ రాంగ్ లేన్‌లోకి వెళ్లిపోవటమే ప్రమాదానికి దారితీసిందని గుర్తించాయి. 'ట్రావెల్స్ బస్సు రాంగ్‌లేన్‌లో మితిమీరిన వేగంతో రావడంతో.. ఎదురుగా సరైన లేన్‌లోనే వస్తున్న టిప్పర్ డ్రైవర్ ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు తన వాహనాన్ని కుడివైపు తిప్పాడు. దీంతో బస్సు వెళ్లి నేరుగా వెళ్లి టిప్పర్ డీజిల్ ట్యాంక్‌ను ఢీకొట్టింది. అందులోని డీజిల్ బస్సుపైకి చిమ్మటం వల్ల మంటలు చెలరేగి క్షణాల్లో అంతటా వ్యాపించాయి' అని నిర్ధారించాయి. బస్సు డ్రైవర్‌కు లేన్ సెన్స్ లేకపోవటం, రోడ్డు మార్కింగ్‌లపైన అవగాహన కొరవడటం కూడా ప్రమాదానికి కారణలయ్యాలయని పేర్కొన్నాయి. బస్సులో వేగంగా మండే స్వభావం కలిగిన పదార్థాలు ఉండటం కూడా మంటల వ్యాప్తికి కారణమైందని తెలిపాయి. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక సమర్పించాయి. స్టీరింగ్ స్టక్ కావడంతో వాహనాన్ని తాను నియంత్రించలేకపోయానని బస్సుడ్రైవర్ పోలీసు విచారణలో వెల్లడించారు. డ్రైవర్ నిద్రమత్తు వల్లే దుర్ఘటన జరిగి ఉంటుందని అధికారులు విశ్లేషిస్తున్నారు.

మార్కాపురం జిల్లా..

అంబటి అనిల్ (27), లియో (5 నెలలు), పెదారికట్ల గ్రామం, కొనకనమిట్ల మండలం, ఉప్పు రమాదేవి (50), లింగారెడ్డిపల్లి, కనిగిరి మండలం, దేవండ్ల రామయ్య (55), బీసీ కాలనీ, కనిగిరి పట్టణం, బందారు పద్మ (28), కనిగిరి పట్టణం, తమ్మిశెట్టి పిచ్చమ్మ (80), తమ్మిశెట్టి రుక్మిణి (26), చల్లగిరిగిల, కనిగిరి మండలం, పొదిలి మహేంద్ర (30) చౌడవరం, వెలిగండ్ల మండలం, నార్సింగి చైత్ర (6), నార్సింగి ప్రభావతి (36), ఉన్నగురవాయపాలెం, పొదిలి మండలం.

నెల్లూరు జిల్లా...

ముత్తంగి వెంకటేశ్వర్లు (45), దాసరిపల్లి, ఉదయగిరి మండలం, ఆత్మకూరు చిన్న (45), బొమ్మరాజుపల్లి, కలిగిరి మండలం , కత్తి జయరాములు (60), మంగళకట్ట, బుచ్చిరెడ్డిపాలెం మండలం, గుల్లపల్లి వెంకటేశ్వర్లు (29), గొట్టిగుండ్ల గ్రామం, కొండాపూర్ మండలం.

## బాలరాముడి నుదుటిపై 'సూర్య తిలకం'

మొదటి పేజి తరువాయి

ఈ ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా 'సూర్య తిలకం' నిలిచింది. సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు నేరుగా ప్రసరించి, అద్భుతమైన తిలకంగా మారాయి. దాదాపు 4 నిమిషాల పాటు ఈ దివ్యమైన దృశ్యం ఆవిష్కృతమవ్వడంతో గర్భగుడి మొత్తం దేదీప్యమానంగా వెలిగిపోయింది. ఈ అద్భుత ఘట్టం వెనుక ఆధునిక విజ్ఞానశాస్త్రం ఉంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏ) శాస్త్రవేత్తలు రూపొందించిన ప్రత్యేకమైన అద్దాలు, కటకాల వ్యవస్థ ద్వారా సూర్యకిరణాలను ఆలయం పై అంతస్తు నుంచి నేరుగా గర్భగుడిలోని విగ్రహంపైకి మళ్లించారు. శ్రీరాముడు సూర్యవంశస్థుడు కావడంతో, ఆయన జన్మదినాన సాక్షాత్తు సూర్యభగవానుడే తిలకం దిద్దినట్లుగా భక్తులు ఈ ఘట్టాన్ని భావిస్తారు. ఈ అద్భుతాన్ని కనులారా వీక్షించేందుకు లక్షలాది మంది భక్తులు అయోధ్యకు తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఆలయ అధికారులు నగరం అంతటా పెద్ద ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ సందర్భంగా బాలరాముడికి 56 రకాల నైవేద్యాలు సమర్పించారు. ఈ ఏడాది వీఐపీ దర్శనాలను రద్దు చేసి, సామాన్య భక్తులకే ప్రాధాన్యం ఇవ్వడం విశేషం. ఈ సూర్య తిలకం వేడుక కేవలం ఆధ్యాత్మిక ఘట్టంగానే కాకుండా, భారత శాస్త్రవేత్తల సాంకేతిక ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది.

## భద్రాచలం ఆలయాన్ని మూడు దశల్లో విస్తరించాలి

మొదటి పేజి తరువాయి

స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఇదే సందర్భంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి నాడు పాలకులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం గోల్కొండ నవాబుల కాలం నుంచి వస్తున్న ఆనవాయితీ. ఈ సంప్రదాయాన్ని గౌరవిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తన అర్ధాంగితో కలిసి స్వామివారికి వస్త్రాలు అందజేశారు. తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టాక, భద్రాద్రి రాముడిపై తన భక్తిని చాటుకుంటూ ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారు. భద్రాచలం ఆలయాన్ని మూడు దశల్లో విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం మొత్తం రూ.586 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా తొలి దశలో రూ.351 కోట్లతో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి శ్రీరామనవమి రోజునే భూమిపూజ చేసి శ్రీకారం చుట్టారు.

## "మేమిద్దరం పనులు చక్కబెట్టగల నాయకులం"

మొదటి పేజి తరువాయి

సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇరు దేశాల మధ్య సంబంధాలు భవిష్యత్తులో మరింత బలపడతాయని ఈ పోస్ట్ ద్వారా అమెరికా విశ్వాసం వ్యక్తం చేసింది. "భారత్‌తో మా అద్భుతమైన సంబంధం రాబోయే కాలంలో మరింత పటిష్ఠమవుతుంది. ప్రధాని మోదీ, నేను ఇద్దరం పనులు చక్కబెట్టేవాళ్లం. ఈ విషయం చాలా మందికి వర్తించదు" అని ట్రంప్ పేర్కొన్నట్లు అమెరికా రాయబార కార్యాలయం తమ పోస్టులో తెలిపింది. ఈ వారం ఆరంభంలో (మంగళవారం నాడు) ఇద్దరు నేతల మధ్య ఫోన్ సంభాషణ జరిగిన నేపథ్యంలో ఈ పోస్ట్ వెలువడటం గమనార్హం. ఆ ఫోన్ కాల్‌లో ప్రధానంగా ఇరాన్ సంక్షోభంపైనే చర్చ జరిగింది. ట్రంప్‌తో ఫోన్ సంభాషణ అనంతరం ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "అధ్యక్షుడు ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. పశ్చిమాసియా పరిస్థితులపై ఫలవంతమైన చర్చ జరిగింది. ఆ ప్రాంతంలో వీలైనంత త్వరగా ఉద్రిక్తతలు తగ్గించి, శాంతిని పునరుద్ధరించడానికి భారత్ మద్దతిస్తుంది. ప్రపంచ వాణిజ్యానికి గుండెకాయ లాంటి హర్మూజ్ జలసంధి మార్గం తెరిచి ఉండటం, సురక్షితంగా ఉండటం ప్రపంచమంతటికీ అత్యంత అవసరం. శాంతి, స్థిరత్వం కోసం జరుగుతున్న ప్రయత్నాలపై నిరంతరం సంప్రదింపులు జరపాలని మేం అంగీకరించాం" అని మోదీ తెలిపారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఆ దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించిన తర్వాత పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. దీనికి ప్రతీకారంగా ఇరాన్.. అమెరికా, ఇజ్రాయెల్ సైనిక స్థావరాలు, వారి మిత్రదేశాలపై డ్రోన్లు, క్షిపణులతో దాడులకు దిగింది. ఈ సంక్షోభం ప్రపంచ మార్కెట్లను, ముఖ్యంగా ఇంధన ధరలను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. గత కొన్నేళ్లుగా ట్రంప్, మోదీల మధ్య బలమైన రాజకీయ భాగస్వామ్యం కొనసాగుతోంది. వాణిజ్యం, రక్షణ, వ్యూహాత్మక అంశాల్లో ఇరు దేశాల సహకారం గణనీయంగా పెరిగింది. తాజా సంక్షోభ పరిస్థితుల్లోనూ ప్రాంతీయ భద్రత కోసం కలిసి పనిచేయాలని ఇద్దరు నేతలు నిర్ణయించుకున్నారు.

## భగ్గుమంటున్న ఎండలు..

ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) పలు ప్రాంతాలకు వడగాలుల హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రంలోని 9 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 32 మండలాల్లో సాధారణ వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. విపత్తుల శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. పార్వతీపురం మన్యం జిల్లాలోని గుమ్మలక్ష్మీపురం, కురుపాం, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, కాకినాడ జిల్లాలోని జగ్గంపేట, తూర్పుగోదావరి జిల్లాలోని కొరుకొండ, ఎన్టీఆర్ జిల్లాలోని జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో తీవ్ర వడగాలులు నమోదయ్యే అవకాశం ఉంది. వీటితో పాటు ఎన్టీఆర్ జిల్లాలో 7, విజయనగరంలో 4, ఏలూరులో 4, పార్వతీపురం మన్యంలో 3, అల్లూరి జిల్లాలో 3, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల్లో రెండేసి చొప్పున, కాకినాడ, గుంటూరు జిల్లాల్లో ఒక్కో మండలం చొప్పున మొత్తం 32 మండలాల్లో వడగాలులు వీస్తాయని పేర్కొంది. శనివారం (మార్చి 28) పరిస్థితి మరింత తీవ్రంగా ఉండవచ్చని, ఏకంగా 90 మండలాల్లో వడగాలులు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వీలైనంత వరకు ఇళ్లకే పరిమితం కావాలని, బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ వంటివి వాడాలని సూచించారు. వృద్ధులు, గర్భిణులు, బాలింతలు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

## సీఎస్ఆర్ నిధులపై ప్రత్యేక పాలసీ

హైదరాబాద్: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధుల సమీకరణతో పాటు వాటి సమర్థ వినియోగానికి ప్రత్యేక పాలసీ రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎస్ఆర్ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజోపయోగ కార్యక్రమాలు చేపడుతున్న సంస్థలను ప్రభుత్వం తరఫున అభినందించాలని సూచించారు. ప్రతి ఏడాది అత్యుత్తమ భాగస్వామ్యం చూపిన సంస్థల ప్రతినిధులను సత్కరించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని, రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఈ అభినందన ఉత్సవాన్ని నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో సీఎస్ఆర్ సెల్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక కార్యాలయం ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ సెల్ ద్వారా కార్పొరేట్ సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వ విభాగాల్లో అందుబాటులో ఉన్న ప్రాజెక్టులు, సీఎస్ఆర్ ద్వారా చేపట్టదగిన కార్యక్రమాల వివరాలన్నింటిని సమన్వయం చేస్తారని సీఎం వివరించారు. సీఎస్ ఆర్ నిధులపై గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు.

ప్రత్యేక సీఎస్ఆర్ పోర్టల్‌కు రూపకల్పన

ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడానికి ప్రత్యేక తెలంగాణ సీఎస్ఆర్ పోర్టల్ రూపొందించాలని సీఎం ఆదేశించారు. ఈ పోర్టల్‌లో సీఎస్ఆర్ విరాళాలు అందించేందుకు, వివిధ విభాగాల పరిధిలో అమలు చేయదగిన ప్రాజెక్టుల వివరాలను సమగ్రంగా పొందుపరచాలని సూచించారు. జాతీయ స్థాయిలో సీఎస్ఆర్ నిధుల్లో తెలంగాణకు కేవలం 3 శాతం వాటా మాత్రమే ఉందని అధికారులు నివేదించగా, రాష్ట్రంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీలు ఇతర ప్రాంతాల్లో సీఎస్ఆర్ ఖర్చు చేయడం సరికాదని సీఎం వ్యాఖ్యానించారు. ఇతర రాష్ట్రాల విధానాలను అధ్యయనం చేసి, తెలంగాణకు మరిన్ని సీఎస్ఆర్ నిధులు రాబట్టేలా కొత్త పాలసీ రూపొందించాలని, కార్పొరేట్ సంస్థలను ఆకర్షించే చర్యలు తీసుకోవాలని సూచించారు.

### రాజకీయాలకు బ్రేక్.. ఆటల బరిలోకి
## తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

హైదరాబాద్: నిత్యం రాజకీయాలు, ప్రజా సమస్యలతో బిజీగా ఉండే తెలంగాణ ప్రజాప్రతినిధులు ఆటల బరిలోకి దిగనున్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం 'లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్2026' నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 28, 29 తేదీల్లో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం వేదికగా ఈ క్రీడా పోటీలు జరగనున్నాయి. ఈ విషయాన్ని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనసభలో అధికారికంగా ప్రకటించారు. ఈ క్రీడల నిర్వహణ కోసం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఛైర్మన్‌గా, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కో-ఛైర్మన్‌గా ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాసనసభ్యులకు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం.

రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించడంతో పాటు రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని నింపడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తెలిపారు. క్రీడలతో పాటు రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఘనంగా ఏర్పాటు చేయనున్నారు. ఈ పోటీల నిర్వహణ కమిటీ కన్వీనర్‌గా ఎమ్మెల్యే మకన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో పాటు మరో 13 మంది సభ్యులను నియమించారు. గురువారం నాడు కమిటీ సభ్యులు సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ నెల 28న మధ్యాహ్నం 3:30 గంటలకు ఎల్బీ స్టేడియంలో క్రీడలు ప్రారంభమవుతాయని కమిటీ స్పష్టం చేసింది. అంతకుముందు మంత్రులు, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి.. స్పీకర్‌ను కలిసి స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు.

## వాణిజ్య సిలిండర్లపై కేంద్రం కీలక నిర్ణయం

ఢిల్లీ: వాణిజ్య, పారిశ్రామిక ఎల్పీజీ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇరాన్ యుద్ధం కారణంగా ఏర్పడిన గ్యాస్ కొరత నేపథ్యంలో కమర్షియల్ సిలిండర్ల కేటాయింపు కోటాను 50 శాతం నుంచి 70 శాతానికి పెంచుతూ శుక్రవారం కీలక నిర్ణయం తీసుకుంది. దిగుమతులకు అంతరాయం ఏర్పడటంతో పరిశ్రమలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ పెంపులో భాగంగా ఉక్కు, ఆటోమొబైల్, టెక్స్‌టైల్, రసాయనాలు, ప్లాస్టిక్స్ వంటి కార్మిక ఆధారిత రంగాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఇతర పరిశ్రమలకు కూడా ఈ రంగాలు మద్దతుగా నిలుస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ఉన్న 50 శాతం కేటాయింపులకు అదనంగా మరో 20 శాతం సరఫరా చేయనున్నట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అయితే, ఈ అదనపు 20 శాతం కోటా పొందాలంటే వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులు తప్పనిసరిగా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల వద్ద నమోదు చేసుకోవడంతో పాటు తమ నగరాల్లోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థల వద్ద పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) కోసం దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. ప్రత్యేక ఉష్ణప్రయోజనాల కోసం ఎల్పీజీని వాడే పరిశ్రమలకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉంటుందని కూడా ఉత్తర్వుల్లో వివరించారు. సిలిండర్ల పంపిణీ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగాలు చూసుకుంటాయని తెలిపింది. ఇదిలా ఉంటే... హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే మరిన్ని భారతీయ ఎల్పీజీ నౌకలకు అనుమతి ఇచ్చేందుకు ఇరాన్ సానుకూలంగా స్పందించింది. ఈ విషయమై భారత అధికారులు జరిపిన చర్చలు ఫలించడంతో త్వరలో గ్యాస్ సరఫరా సంక్షోభం తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు.

## అంతర్జాతీయ ఉద్రిక్తతలు.. భగ్గుమన్న బంగారం, వెండి ధరలు

ఢిల్లీ: అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గకపోవడంతో బంగారం, వెండి ధరలు ఇవాళ ఒక్కసారిగా భగ్గుమన్నాయి. సురక్షితమైన పెట్టుబడిగా భావించే పసిడికి డిమాండ్ పెరగడంతో రేట్లు ఆకాశాన్నంటాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఏప్రిల్ 2 గోల్డ్ ఫ్యూచర్స్ ధర ఏకంగా 2.27శాతం పెరిగి, ఇంట్రాడేలో 10 గ్రాములకు రూ. 1,42,660 గరిష్ఠ స్థాయిని తాకింది. ఇది ఒకే రోజులో రూ. 3,167 పెరగడం గమనార్హం. ఆ తర్వాత కాస్త తగ్గి, రూ. 3,007 లాభంతో రూ. 1,42,500 వద్ద ట్రేడ్ అయింది. వెండి కూడా బంగారం బాటలోనే పయనించింది. మే 5 సిల్వర్ ఫ్యూచర్స్ ధర 3.65శాతం మేర ఎగబాకి, కిలోకు రూ. 2,27,901 రికార్డు స్థాయిని నమోదు చేసింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి కిలో వెండి సుమారు రూ. 7,925 లాభంతో రూ. 2,27,799 వద్ద నిలిచింది. అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్తతల కారణంగా మదుపరులు ఈక్విటీల నుంచి పెట్టుబడులను బంగారం, వెండి వంటి సురక్షితమైన సాధనాల వైపు మళ్లిస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో ఈ విలువైన లోహాల ధరలు పెరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 2 శాతానికి పైగా తగ్గి బ్యారెల్‌కు 100 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది.

## ఇరాన్‌పై దాడులను మరో 10 రోజులు నిలిపివేసిన అమెరికా

ఢిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ మేఘాలకు తాత్కాలికంగా తెరపడింది. ఇరాన్‌పై సైనిక దాడుల నిలిపివేతను మరో 10 రోజుల పాటు పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ చేసిన అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని, ఏప్రిల్ 6 వరకు ఆ దేశ ఇంధన, విద్యుత్ మౌలిక సదుపాయాలపై ఎలాంటి దాడులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. యుద్ధాన్ని ముగించేందుకు ఇరాన్‌తో జరుపుతున్న చర్చలు అద్భుతంగా ముందుకు సాగుతున్నాయని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో పేర్కొన్నారు. చర్చల్లో మంచి పురోగతి కనిపిస్తోందని, దీనిపై వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. ఈ సానుకూల వాతావరణం నేపథ్యంలోనే దాడుల నిలిపివేతను పొడిగించినట్లు వివరించారు. గతంలో హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవాలంటూ ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేశారు. ఇప్పుడు ఆ గడువును మరో పది రోజులకు పెంచుతూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు, ఇరాన్‌తో ఉద్రిక్తతల కారణంగా తన చైనా పర్యటనను మే 14, 15 తేదీలకు వాయిదా వేసుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. ఇరాన్ తన పొరుగు దేశాలైన సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈలను లక్ష్యంగా చేసుకుంటోందని ఆయన ఆరోపించారు. తాజా పరిణామాలతో ఈ 10 రోజుల విరామం శాశ్వత కాల్పుల విరమణకు దారితీస్తుందో లేదోనని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

### గుజరాత్ తీరానికి 'జగ్ వసంత్'..
## 42 వేల టన్నుల గ్యాస్‌తో రాక

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ భారత్‌కు మరో ఎల్పీజీ ట్యాంకర్ సురక్షితంగా చేరుకుంది. 'జగ్ వసంత్' అనే పేరు గల ఈ నౌక, 42,000 టన్నుల ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ తో శుక్రవారం గుజరాత్‌లోని కాండ్లా ఓడరేవుకు వచ్చింది. హర్మూజ్ జలసంధి మూసివేత భయాల నడుమ ఈ నౌక తన ప్రయాణ మార్గంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం గమనార్హం. 'పైన్ గ్యాస్' అనే మరో ట్యాంకర్‌తో కలిసి ప్రయాణం ప్రారంభించిన 'జగ్ వసంత్'.. సంప్రదాయ మార్గానికి బదులుగా ఖేష్మ్-లారక్ ఛానెల్ ద్వారా హర్మూజ్ జలసంధిని దాటింది. ఈ మార్గంలో ప్రయాణిస్తున్నప్పుడు తమను స్పష్టంగా భారతీయ నౌకలుగా గుర్తించేందుకు 'IND SHIP AND CREW', 'JGVASNTIND-SHIPINDCRW' వంటి సందేశాలను ప్రసారం చేశాయి. ఇరాన్ అధికారుల నుంచి ముందస్తు అనుమతితోనే ఈ నౌకలు ఇలా ప్రయాణించి ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఇటీవలి కాలంలో భారత్‌కు సురక్షితంగా చేరుకున్న మూడో ఎల్పీజీ ట్యాంకర్ ఇది. ఇప్పటికే 'శివాలిక్', 'నందా దేవి' అనే మరో రెండు నౌకలు గుజరాత్‌లోని ముంద్రా, వాడినార్ ఓడరేవులకు చేరుకున్నాయి. ఆ రెండు నౌకలు కలిపి 92,000 టన్నులకు పైగా ఎల్పీజీని తీసుకొచ్చాయి. 'జగ్ వసంత్' హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటిందని నౌకాయాన మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ముందే వెల్లడించారు. ప్రస్తుతం కాండ్లా పోర్టుకు చేరిన ఈ నౌక నుంచి ఎల్పీజీ బదిలీ ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది.

## శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని అన్నదాన ప్రసాద కార్యక్రమముకు ఎస్ ఎల్ ఎన్ గ్రూప్

ఆఫ్ డైరెక్టర్ జాలిగం రాకేష్ శ్రీరామ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డికి 50,000/ విరాళం అందజేశారు



కుత్బుల్లాపూర్ మార్చి 27 ( లోకల్ గైడ్ ప్రతినిధి )శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని అన్నదాన ప్రసాద కార్యక్రమమునకు శ్రీ ఎస్ ఎల్ ఎన్ గ్రూప్ ఆఫ్ డైరెక్టర్ జాలిగం రాకేష్ శ్రీరామ నగర్ కాలనీ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డికి 50 వేలు విరాళం అందజేశారుఈ కార్యక్రమంలో ప్రసన్న నగర్ మాజీ ప్రెసిడెంట్ రామచందర్ అన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాలిగం రాకేష్ మాట్లాడుతూ. శ్రీరామనవమి హిందువులుకు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్రమైన పండుగ.అని చైత్ర శుద్ధ నవమి నాడు, మధ్యాహ్నం 12 గంటల వేళలో శ్రీమహావిష్ణువు ఏడవ అవతారమైన శ్రీరాముడు జన్మించిన దినంగా దీనిని జరుపుకుంటారు అన్నారు. ఈ రోజున సీతారాముల కల్యాణం, పూజలు, పానకం, వడపప్పు నైవేద్యం ప్రధానమైనవి. రాముడు ఆదర్శ పురుషుడు, సత్య ధర్మాలకు ప్రతీక. ఋతువు, చైత్ర శుద్ధ నవమి, పునర్వసు నక్షత్రం, కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం అభిజిత్ ముహూర్తంలో రాముడు జన్మించాడు.సీతారాముల కల్యాణం శ్రీరామనవమి రోజునే అయోధ్యలో శ్రీరాముడు, సీతాదేవిల వివాహం జరిగిందని నమ్ముతారు, అందుకే దేవాలయాల్లో కల్యాణోత్సవం వైభవంగా నిర్వహిస్తారు అని చెప్పారు.భక్తులు ఉపవాసం ఉండి, రామనామాన్ని స్మరిస్తూ పూజ చేస్తారు. ఈ రోజున పానకం, వడపప్పు (నానబెట్టిన పెసరపప్పు) సమర్పించడం ఆచారంగా వస్తుంది కుత్బుల్లాపూర్ మరియు తెలంగాణ ప్రజలందరూ సుఖశాంతులతో ఆ శ్రీరామ ప్రభు ఆశీస్సులు ఎల్లప్పుడూ వారి మీద ఉండాలని కోరుతూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు శ్రీరాం నగర్ కాలనీ డివిజన్ అభివృద్ధి కోసం సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని జాలిగం రాకేష్ ఉద్యమకారుడు సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## జాలిగం రాకేష్ ఆధ్వర్యంలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు



కుత్బుల్లాపూర్ మార్చి 27( లోకల్ గైడ్ ప్రతినిధి )చిన్న హనుమాన్ జయంతి సందర్భంగావి జాలిగం రాజేష్ ఉద్యమకారుడు కుత్బుల్లాపూర్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆధ్వర్యంలోచింతల్, అంబేద్కర్ నగర్లోని హనుమాన్ దేవాలయంలో. జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగాఅన్నప్రసాద వితరణ కోసం ఆలయ కమిటీ సభ్యులకు భక్తిపూర్వకంగా జాలిగం రాజేష్ 5000 రూపాయలను విరాళం అందజేయడం జరిగింది. ఈ జయంతి వేడుకలు సందర్భంగా జాలిగం రాజేష్ మాట్లాడుతూభక్తి, సేవాభావం మన సంస్కృతికి ప్రతీకలు. ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వామి కావడం ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ దిలీప్ , నరసింహ చారి,గిరి , శ్రీను మరియు సభ్యులు కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొని చిన్న హనుమాన్ జయంతి వేడుకలు విజయవంతం చేశారు

## ఖాజాగూడ గ్రామంలో ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు

-మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ప్రత్యేక పూజలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడలో శ్రీ రామనవమి మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి శ్రీరామునికి ప్రార్థనలు చేశారు. గ్రామస్థులందరూ ఐక్యతతో ఒకే తాటిపై ఈ వేడుకలను నిర్వహించడం విశేషం. పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని కొమిరిశెట్టి వినయ్ కుమార్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖాజాగూడ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ రామనవమి వేడుకలను ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమం గ్రామస్థుల ఐక్యతకు, సంప్రదాయాల పరిరక్షణకు నిదర్శనంగా నిలిచింది. ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ప్రజలతో కలిసి పండుగలలో పాల్గొనడం ద్వారా సామాజిక బంధాలను మరింత బలోపేతం చేస్తోంది. ముఖ్యంగా అన్నదాన కార్యక్రమం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో పరస్పర సహకారం, సేవాభావాన్ని పెంపొందించే దిశగా కీలక పాత్ర పోషిస్తున్నాయి.

## హాకీ ఇండియా అవార్డులకు వెళ్తున్న తెలంగాణ హాకీ చైర్మన్ కొండ విజయ్ కుమార్ అదుపులోకి

-హైదరాబాద్, ఢిల్లీ ఎయిర్‌పోర్టుల్లో ఐటీ అధికారుల చర్యలు..విచారణ ప్రారంభం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, హోప్ ఫౌండేషన్ ప్రతినిధి, తెలంగాణ హాకీ చైర్మన్ (బంగారు బాబు) కొండ విజయ్ కుమార్‌ను ఆదాయపు పన్ను (ఇన్‌కమ్ టాక్స్) అధికారులు అదుపులోకి తీసుకున్న ఘటన సంచలనంగా మారింది. వివరాలు ఇలా ఉన్నాయి, న్యూఢిల్లీలో జరుగుతున్న హాకీ ఇండియా అవార్డుల ప్రధానోత్సవంలో పాల్గొనడానికి కొండ విజయ్ కుమార్ గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి బయలుదేరారు. అయితే అక్కడే స్థానిక ఐటీ అధికారులు ఆయనను అడ్డుకొని పాన్ కార్డును స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అనంతరం న్యూఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న వెంటనే ఢిల్లీ ఇన్‌కమ్ టాక్స్ విభాగానికి చెందిన అధికారులు అక్కడే ఆయనను అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. విమానాశ్రయం ప్రాంగణంలోనే పలువురు అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటన పలు అనుమానాలకు తావిస్తోంది. సాధారణంగా ఇన్‌కమ్ టాక్స్ అధికారులు ఎవరినైనా విమానాశ్రయాలలో అడ్డుకోవడం, అదుపులోకి తీసుకోవడం వంటి చర్యలు తీసుకోవడం వెనుక ముఖ్య కారణాలు ఉంటాయి: ఆర్థిక లావాదేవీలలో అనుమానాలు: భారీ మొత్తాల నగదు లేదా అనుమానాస్పద ట్రాన్సాక్షన్లు ఉన్నప్పుడు ఐటీ అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారు.పన్ను ఎగవేత కేసులు, గతంలో నమోదైన కేసులు లేదా విచారణలో ఉన్న అంశాలు ఉంటే, ప్రయాణ సమయంలో అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది. లుక్ అవుట్ నోటీసులు, దేశం విడిచి వెళ్లకుండా నిరోధించడానికి ముందుగా జారీ చేసిన నోటీసుల ఆధారంగా కూడా ఈ చర్యలు తీసుకోవచ్చు. ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి అధికారికంగా ఇన్‌కమ్ టాక్స్ విభాగం ఎలాంటి స్పష్టమైన ప్రకటన విడుదల చేయలేదు. కొండ విజయ్ కుమార్ పై ఉన్న ఆరోపణలు, విచారణ వివరాలు ఇంకా వెలుగులోకి రావాల్సి ఉంది. రాజకీయ, క్రీడా వర్గాలలో చర్చలు, తెలంగాణ హాకీకి చైర్మన్‌గా, సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న వ్యక్తి కావడంతో ఈ ఘటన రాజకీయ, క్రీడా వర్గాలలో చర్చనీయాంశమైంది. హాకీ ఇండియా అవార్డుల వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి వెళ్తున్న సమయంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ సంఘటనపై పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉన్నప్పటికీ, ఇన్‌కమ్ టాక్స్ అధికారుల ఈ చర్యలు మరింత పెద్ద ఆర్థిక లేదా పరిపాలనా అంశాలకు సంబంధించినవై ఉండవచ్చని భావిస్తున్నారు. అధికారిక ప్రకటనల కోసం వేచి చూడాల్సి ఉంది.

## శేరిలింగంపల్లి జోన్‌లో పారిశుద్ధ్యంపై కఠిన చర్యలు..కమిషనర్ జి శ్రీజన



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి జోన్ మీటింగ్ హాల్‌లో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో సిఎంసి నగర కమిషనర్ జి.శ్రీజన అధ్యక్షతన పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. ఇంటి ఇంటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రతి ఇంటి నుంచి నేరుగా చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అలాగే కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్స్‌లో ప్రతి షాపు యజమాని తన చెత్తను ఆటో డ్రైవర్‌కు తప్పనిసరిగా అందించాల్సిందిగా సూచించారు. ఈ నిబంధనలు పాటించని పక్షంలో పెనాల్టీలు విధించాలని స్పష్టం చేశారు. ప్రజలలో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కూడా సూచించారు. క్షేత్రస్థాయి లో చేపట్టే పారిశుద్ధ్య చర్యలే ముఖ్యమని కమిషనర్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ఇంజనీరింగ్‌కు సంబంధించిన పలు సమస్యలను సమీక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి జోన్ ఐటీ పరిశ్రమలకు కేంద్రంగా ఉన్నందున ఆ స్థాయిలోనే రహదారుల నిర్వహణ జరగాలని తెలిపారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త కుప్పలను తొలగించాలి, ఫ్లైఓవర్లపై మట్టి, ఇసుక, ఇతర వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా పర్యవేక్షించి, లోటుపాట్లను సవరించుకుంటూ శుభ్రమైన పరిసరాలు ఏర్పడేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ (శేరిలింగంపల్లి జోన్), అపూర్వ చౌహాన్ (కూకట్పల్లి జోన్)తో పాటు వివిధ జోన్లకు చెందిన డిప్యూటీ కమిషనర్లు, డీఈలు, ఎస్‌డబ్ల్యూఎంఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలకు సిద్ధమైన తెలుగు రాష్ట్రాలు

-పూజలకు శుభ ముహూర్తం ఇదే

-ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన మిరియాల కుటుంబం





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చైత్ర శుద్ధ నవమి సందర్భంగా జరుపుకునే శ్రీరామనవమి పర్వదినానికి తెలుగు రాష్ట్రాలు సిద్ధమయ్యాయి. హిందువులకు అత్యంత పవిత్రమైన ఈ పండుగ రోజున శ్రీరాముడు జన్మించిన దినంగా భావించి భక్తులు విశేషంగా ఆరాధిస్తారు. పండితుల ప్రకారం రేపు ఉదయం 11:06 గంటల నుంచి మధ్యాహ్నం 1:31 గంటల వరకు శ్రీరాముని పూజలకు అత్యంత శుభ సమయంగా సూచిస్తున్నారు. ఈ సమయంలో ప్రత్యేక పూజలు, సీతారాముల కళ్యాణోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ప్రత్యేకంగా భద్రాచలంలో జరిగే సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరుగుతుంది. అక్కడ రేపు మధ్యాహ్నం సుమారు 12 గంటలకు సీతారాముల కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. ఈ వేడుకను ప్రత్యక్షంగా లేదా టెలివిజన్ ద్వారా లక్షలాది మంది భక్తులు వీక్షిస్తారు. పండితులు భక్తులకు సూచిస్తూ మధ్యాహ్నం ఒంటి గంటలోపు ఇంట్లో స్వామివారికి నివేదనలు సమర్పించి, అనంతరం ప్రసాదాన్ని స్వీకరించి భోజనం చేయాలని తెలిపారు. ఈ పండుగ ఆధ్యాత్మికత, ధర్మం, సత్యం, నీతి వంటి విలువలను గుర్తుచేస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, యువ నాయకుడు మిర్యాల ప్రీతం ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. శ్రీరామనవమి పర్వదినం కేవలం ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాకుండా, కుటుంబ సమైక్యత, భక్తి, ధర్మాచరణలకు ప్రతీకగా నిలుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## దౌల్తాబాద్ నూతన సర్పంచ్ వావిలాల సంగీత నరసింహ యాదవ్‌కు

-యాదవ సంఘం ఘన సత్కారం



దౌల్తాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన వావిలాల సంగీత నరసింహ యాదవ్ ని యాదవ సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం పెరుగు ఐలేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన సర్పంచ్‌ను అభినందించారు. ఆయన మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధి, సామాజిక సేవలో నూతన సర్పంచ్ ముందుండాలని ఆకాంక్షించారు. అందరూ కలిసి నూతన సర్పంచ్ కు పుష్పగుచాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు గ్రామ అభివృద్ధికి సమిష్టి కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పెరుగు రమేష్ యాదవ్, పి.గణేష్ యాదవ్, లక్డారం మల్లేష్ యాదవ్, ఒగ్గు కృష్ణ యాదవ్, శంకర్ ముదిరాజ్, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపిరెడ్డిపల్లిలో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

పాల్గొన్న ఎస్పీ వినీత్ దంపతులు



నారాయణపేట మార్చి 27:(లోకల్ గైడ్: నారాయణపేట మండలం అపిరెడ్డిపల్లి గ్రామం రామ దేవుని గుట్టపై వెలసిన రామాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉదయం ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ పెద్దలు కల్యాణానికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సీతా రాముల కళ్యాణ మహోత్స వంలో నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ దంప తులు పాల్గొన్నారు. అనంతరం ఎస్పీ వినీత్ మాట్లా డుతూ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధార్మిక విలువలు నెలకొనాలని ఆకాంక్షించారు.కల్యాణోత్సవం సందర్భంగా నిర్వాహ కులు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.ఎస్పీ దంపతులను నిర్వాహకులు శాలువాతో సన్మానిం చారు.ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.



## ప్రజల సంక్షేమమే ప్రధాని మోదీ లక్ష్యం పెట్రో ధరల తగ్గింపుపై నందు నామాజీ హర్షం



నారాయణపేట మార్చి 27(లోకల్ గైడ్: దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యం గా ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయాలు తీసుకుంటారని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇంధన సంక్షోభం సమయం లోనూ దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పెట్రోల్,డీజిల్ పై 10 రూపాయల సుంకం తగ్గించడం చరిత్రాత్మకం అన్నారు.పశ్చిమాసియా యుద్ధం సందర్భంగా మిగతా ప్రపంచ దేశాల్లో ధరలు పెంచితే ప్రధాని నరేంద్రమోడీ మాత్రం దేశ ప్రజల సంక్షేమ మే లక్ష్యంగా పెట్రోల్ డీజిల్ ధరలు 10 రూపాయలు తగ్గించారని అన్నారు.ఇది రానున్న రోజుల్లో భారత్ విశ్వగురు కావడానికి నిదర్శనమని అన్నారు.ఇది సామాన్యం ప్రజలకు ఎంతో ఉపశమమనిఅన్నారు.సంక్షోభ సమయంలో పెట్రో ధరలు తగ్గించిన ప్రధాని నరేంద్ర మోదీ కి,కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీరాముని జీవితం అందరికీ ఆదర్శం

ఎస్పీ డాక్టర్ వినీత్

ఘనంగా శ్రీరామ నవమి ఉత్సవాలు.

భారీ మోటార్ సైకిల్ ర్యాలీ



నారాయణపేట మార్చి 27(లోకల్ గైడ్: నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ ఉదయం పల్లా హనుమాన్ దేవాలయం దగ్గర హిందూ మత పెద్దలు, యువకులతో కలిసి శ్రీ ఆంజనేయ స్వామి వారినిదర్శించుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించా రు.అనంతరం భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించా రు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శ్రీరాముని జీవితం అందరికీ ఆదర్శమని సమాజంలో మంచిని స్వీక రిద్దాం మంచిని పంచుదాం శ్రీ రామచంద్రుడి దివ్య ఆశీస్సు లతో అంత సుఖసంతో షాలతో ఉండాలని కోరుకుం టూ జిల్లా ప్రజలకు, ప్రజాప్ర తినిధులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా తమ పండుగ లను శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లాలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సీఐ లు శివ శంకర్ , నాగార్జున ఎస్ఐ వెంకటేశ్వర్లు,వి ఎచ్ పి నాయకులు, బజరంగ్దళ్ యువత, కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్ నాయకులు, తది తరులు పాల్గొన్నారు.

## గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గారితో శేరిలింగంపల్లి ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ గారు భేటీ

లోక్ భవన్ లో మర్యాదపూర్వక సమావేశం

గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా గారిని సన్మానించిన చిర్రా రవీందర్ యాదవ్ గారు

గవర్నర్ గారికి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమ అందజేత

చైత్ర నవరాత్రి మహాష్టమి ఫలహార వేడుకల్లో పాల్గొన్న చిర్రా రవీందర్ యాదవ్ గారు

దివ్యశక్తి ఆరాధనకు ప్రతీకగా మహాష్టమి నిలుస్తుంది -చిర్రా రవీందర్ యాదవ్

అమ్మవారి శక్తి స్వరూపమైన దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, మనలోని అజ్ఞానం, అహంకారం, దుర్గుణాలను తొలగించుకోవాలని స్పష్టం




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా గారితో శేరిలింగంపల్లి ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ గారు భేటీ అయ్యారు. లోక్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా గారిని చిర్రా రవీందర్ యాదవ్ గారు సన్మానించారు. అనంతరం గవర్నర్ గారికి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేశారు. తెలంగాణలో




తొలిసారి ఘనంగా మహాష్టమి ఫలహార వేడుకలు జరుగుతుండగా.. చైత్ర నవరాత్రి మహాష్టమి ఫలహార వేడుకల్లో గవర్నర్ ఆహ్వానం మేరకు ఆయనతో పాటు చిర్రా రవీందర్ యాదవ్ గారు పాల్గొన్నారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. దివ్యశక్తి ఆరాధనకు ప్రతీకగా మహాష్టమి నిలుస్తుందని వెల్లడించారు. అమ్మవారి శక్తి స్వరూపమైన దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, మనలోని అజ్ఞానం, అహంకారం, దుర్గుణాలను తొలగించుకోవాలని స్పష్టం చేశారు.

## ఎన్ ఎస్ ఎస్ఆధ్వర్యంలో జాజాపూర్ లోఇంటింటి సర్వే



నారాయణపేట మార్చి 27(లోకల్ గైడ్: నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ 1 ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రోగ్రామ్ అధికారి జి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో 3వ రోజు గ్రామంలోని 12 వార్డుల్లో వాలంటీర్లు పలు అంశాలపై సర్వే చేశారు. ముఖ్యంగా అక్షరాస్యత, బాల కార్మికు లు, పాఠశాల డ్రాప్ అవుట్, మరుగుదొడ్లు, ప్రభుత్వ పథ కాలు , చేనేత కార్మికుల జీవ న విధానము గురించి వివరాలు తెలుసుకొన్నారు. అలాగే పచ్చదనం, పరి శుభ్రత, పర్యావరణ పరిర క్షణ, ప్లాస్టిక్ నివారణ, శుభ్ర త, మరుగు దొడ్ల వినియోగం తదితర అంశాలపై ప్రజలను చైతన్యం చేశారు.ఈ కార్య క్రమంలో కళాశాల అధ్యా పకులు అశోక్, రాము వాలం టీర్లు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు


-పలు ప్రాంతాలలో ప్రత్యేక పూజలలో పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు డివిజన్లలో భక్తిశ్రద్ధలతో మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పలు ప్రాంతాలలో నిర్వహించిన కార్యక్రమాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మియాపూర్ డివిజన్‌లోని మక్త మహబూబ్‌పేట్‌లో శివరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రామనవమి మహోత్సవంలో పాల్గొన్న సాయిబాబా, శ్రీ సీతారాముల వారికి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా, నల్లగండ్ల డివిజన్‌లోని ఎన్టీఆర్ నగర్‌లో జరిగిన వేడుకలలో కూడా సాయిబాబా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, వెంకట్ రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.ఇంకా నల్లగండ్ల డివిజన్‌లోని నేతాజీ నగర్‌లో నిర్వహించిన శ్రీ రామనవమి ఉత్సవాలలో సాయిబాబా పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్ సాగర్, రామేశ్వరమ్మ, తదితరులు స్థానికులు పాల్గొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వివిధ ప్రాంతాలలో శ్రీ రామనవమి వేడుకలు ఘనంగా జరగడం, ప్రజలలో ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతున్న సంకేతంగా కనిపిస్తోంది. ముఖ్యంగా స్థానిక నాయకులు స్వయంగా పాల్గొని పూజలు నిర్వహించడం వల్ల ప్రజలతో మరింత అనుబంధం పెరుగుతోంది. ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను బలపరచడమే కాకుండా, సంప్రదాయాల పరిరక్షణకు దోహదం చేస్తున్నాయి అని అన్నారు.

## కొండాపూర్ డివిజన్‌లో వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు


-పాల్గొన్న మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కొండాపూర్ డివిజన్‌లో శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు కాలనీలలో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ (ఏ బ్లాక్), రాజరాజేశ్వరి నగర్, గోల్డెన్ తులిప్, రాఘవేంద్ర నగర్, డైమండ్ హిల్స్ కాలనీలలో ఏర్పాటు చేసిన కళ్యాణ మండపాలలో భక్తి వాతావరణం నెలకొంది. ఈ వేడుకలకు కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా హమీద్ పటేల్ ప్రతి కాలనీలోని కళ్యాణ మండపాలను సందర్శించి, భక్తులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని సేవలందించారు. సీతారాముల కళ్యాణాన్ని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హమీద్ పటేల్ మాట్లాడుతూ..ధర్మానికి ప్రతీకగా సత్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన శ్రీరాముడు అవతార దినం శ్రీరామనవమి అని పేర్కొన్నారు. రామరాజ్యం అంటే ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించే సమాజమని తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాల తో, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.

## అమీన్ పూర్ లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

-పాల్గొన్న..తుమ్మల పాండురంగారెడ్డి, రుష్వంత్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని అమీన్పూర్, బీరంగూడ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, దేవాలయాలశ్రీశీ నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఈ వేడుకలలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, యువ నాయకులు తుమ్మల రుష్వంత్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు దేవాలయాలశ్రీశీ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలశ్రీశీ మాజీ కౌన్సిలర్ కొల్లూరి చంద్రకళ గోపాల్, సీనియర్ నాయకులు దాసు యాదవ్, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవేందర్ రెడ్డి, దీపక్ రెడ్డి, సతీష్ రెడ్డి, సుశాంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతా రామ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న డాక్టర్ కూరపాటి ప్రదీప్



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం నగరంలో ట్రంక్ రోడ్ శ్రీ సీతా రామ భక్త బృందం ఆధ్వర్యంలో గత 14ఏళ్లుగా శ్రీరామ కళ్యాణ మహోత్సవం కనుల పండగగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు . శ్రీరామనవమి సందర్భంగా భక్తుల సందోహంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు . డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపలకు పాత్రులు అయ్యారు . అనంతరం శాలవతో సత్కరించారు . మంగళ తోరణాలతో అలంకరించి స్వామి వారి విగ్రహాలను , ముత్యాల తలంబ్రాలు , పట్టు వస్త్రాలు , మంగళసూత్రాలు కల్యాణ మండపానికి ఊరేగింపుగా తీసుకొని వచ్చారు . ఆ తర్వాత కళ్యాణం ప్రారంభమైంది . పానకం వితరణ , జీలకర్ర బెల్లం సమర్పించుట , మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ , సాయంకాల పూజ , పవళింపు సేవ కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి , డాక్టర్ వీరేంద్ర చిట్టి , డాక్టర్ నాగేశ్వరరావు , పొన్నూరు లక్ష్మణరావు , వేముల వెంకట శ్రీనివాస్ , దాచేపల్లి గురుప్రసాద్ , బోజెడ్ల రామ్మోహన్రావు , చరణ్ కుమార్ , పసుమర్తి శ్రీనివాస్ , కనమర్లపూడి శ్రీరాములు , మద్రి రాజేష్ , శ్రీరంగం రామమూర్తి తదితరులు పాల్గొన్నారు .

# వల్మీడి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామివారి

కళ్యాణ మహోత్సవం స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ..





పాలకుర్తి (లోకల్ గైడ్ )పాలకుర్తి మండలంలోని వల్మీడి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ప్రసిద్ధిగాంచిన ఉత్సవాన్ని దర్శించేందుకు పరిసర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. గ్రామమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది..ఈ మహోత్సవంలో స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, పుస్తె మెట్టలు సమర్పించి సంప్రదాయబద్ధంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, వేద మంత్రోచ్చారణల నడుమ, పండితుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తులను ఆకట్టుకున్నాయి.కళ్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు అత్యంత భక్తి, శ్రద్ధలతో సాగాయి. స్వామివారి కల్యాణం కళ్లారా చూసిన భక్తులు తమ జీవితంలో ఒక ప్రత్యేక అనుభూతిగా భావించారు. గ్రామంలో ప్రత్యేకంగా అలంకరించిన దేవాలయం, విద్యుత్ దీపాలతో ప్రకాశించిన వీధులు ఉత్సవానికి మరింత శోభను చేకూర్చాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి .. కలిసి సుమారు 10 వేల మందికి అన్నదానం ఏర్పాటు చేయడం విశేషం. అన్నదానం కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించబడింది. భక్తులకు శుభ్రంగా, సమృద్ధిగా భోజనం వడ్డించి నిర్వాహకులు సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం పట్ల భక్తులు ప్రశంసలు కురిపించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. శ్రీరామనవమి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. శ్రీరాముడి జీవితం మనకు సత్యం, ధర్మం, న్యాయం మార్గంలో నడవాలని బోధిస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ ఐక్యతతో, శాంతియుతంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వల్మీడి గ్రామంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించబడుతుందని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూలతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భక్తులందరికీ ఆరోగ్యం, ఆనందం కలగాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతమైందని అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నెరిటీ లక్ష్మీ చంద్రయ్య, ఆలయ ధర్మకర్తలు, మార్కెట్ చైర్మన్ లు, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లు, బ్లాక్ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం మీద వల్మీడి గ్రామంలో జరిగిన ఈ శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవం భక్తి, సేవా భావానికి ప్రతీకగా నిలిచింది.

## స్వప్నలోక్ లో ఘనంగా సీతారామ కల్యాణం



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి మారెడ్డి జిల్లా కేంద్రంలోని స్వప్నలోక్ కాలనీలో కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శనివారం సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని స్వప్నలోక్ కార్యవర్గం, కాలనీవాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారని ఆలయ అర్చకులు శ్రీహర్ష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రామనవమి సందర్భంగా శనివారం ఉదయం ఆలయంలో అఖండ నామము, సుప్రభాతసేవ, మూల విరాట్లకు, ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకం, మంగళస్నానం, సహస్రనామార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ, సాయంత్రం పల్లకీ సేవలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, వైస్ ఛైర్ పర్సన్ కాసర్ల గోదావరి స్వామి, 11వ వార్డ్ కౌన్సిలర్ రాణి శ్రీనివాస్, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి మండల తహసీల్దార్ అంతుల రమేష్ బదిలీ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 27 : కారేపల్లి మండలంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న అనంతుల రమేష్ ను బదిలీ చేస్తూ ఉత్తర్యులు జారి చెయ్యడం జరిగింది. గతంలో పనిచేసిన కల్లూరు మండలం సబ్ కలెక్టరు ఆఫీస్ లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా నియమిస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.కారేపల్లి మండల తహసీల్దార్ గా అనంతుల రమేష్ ప్రజలకు అందుబాటులో ఉండి , వివిధ సమస్యల పరిష్కారంలో , మండల అభివృద్ధి కై నిర్ణతరం పాటుపడ్డారు. కారేపల్లి మండలానికి నూతనంగా వీ . వెంకటేశ్వర్లు నేలకొండపల్లి మండలం నుండి బదిలీగా రానున్నారు .

## ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల వరంగల్ క్రాస్ రోడ్ నందు



( లోకల్ గైడ్ ‘) ఖమ్మం :శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు జరిగిన శ్రీరామనవమి కల్యాణోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గారు మరియు



మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పోకబత్తిని అనిత గారు , 29వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి ఉమా వెంకటేశ్వర్లు గారు , కాంగ్రెస్ నాయకులు నూకల రామ్మోహన్ రెడ్డి గారు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ గారు, మున్సిపల్ నాయకులు వెంపటి రవి గారు, శ్రీమతి కొట్టం శిరీష రంజిత్ రెడ్డి గారు మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## తల్లాడలో ఫ్యూచర్ జెన్ ఏసీ క్యాంపస్ స్కూల్ ప్రారంభం..

## శ్రీరామనవమి రోజున సత్యనారాయణ వ్రతం, శాంతి హోమాలు..

జిల్లాలోనే తొలిసారిగా ఏసీ క్యాంపస్ స్కూల్ ప్రారంభం..

స్కూల్ చైర్మన్ ధలువాయి కిషోర్ కుమార్, డైరెక్టర్ సాయి మెహర్..



తల్లాడ:లోకల్ గైడ్ : ఖమ్మంజిల్లా తల్లాడ పట్టణంలోని కొత్తగూడెం రోడ్డులో శ్రీ సప్తగిరి వెంచర్ లో మెహర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన హంగులతో నిర్మించిన ఫ్యూచర్ జెన్ ఏసి స్కూల్ శు క్రవారం ప్రారంభమైంది. శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా స్కూల్ చైర్మన్ ధలువాయి కిషోర్ కుమార్, డైరెక్టర్ సాయి మెహర్ చేతులమీదుగా ప్రారంభించారు. తొలుత శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శాంతి హోమం, సత్యనారాయణ వ్రతం, శ్రీరాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. పూజారులు, అర్చకుల వేదమంత్రాల నడుమ ప్రత్యేక వ్రతాలు చేశారు. అనంతరం చైర్మన్ కిషోర్ కుమార్, డైరెక్టర్ సాయి మెహర్ మాట్లాడుతూ జిల్లాలోనే తొలిసారిగా తల్లాడలో ఏసీ క్యాంపస్ స్కూల్ ను ప్రారంభించినట్లు తెలిపారు. బావి భారత పౌరులకు మెరుగైన విద్యను అందించాలనే సదుద్దేశంతో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన విద్యను అందిస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యం, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే డిజిటల్ విద్యను కార్పొరేట్ స్థాయిలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇటువంటి రెండు, మూడు మాత్రమే ఉన్నాయని, అలాంటిది గ్రామీణ ప్రాంత విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా తల్లాడ పట్టణంలో స్కూలును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్కూల్ గదుల్లో పరిమిత విద్యార్థులచే విద్యాబోధన అందిస్తామన్నారు. ఈ ప్రాంత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీరామ నవమి వేడుకలతో జగమంతా రామ మాయం. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కనుల పండుగగా సీతారాముల కల్యాణ మహోత్సవాలు.

శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, భక్తులు.

పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): అంతా రామమయం... ఈ జగమంతా రామమయం... అంతా రామమయం.... అనే శ్రీరాముణ్ణి కొలిచే భక్తి పాటలు, శ్రీరామనామస్మరణంతో శ్రీరామాలయాలు భక్తుల ప్రత్యేక పూజలతో మారు మ్రోగాయి. రాములోరి కల్యాణం వీక్షించేందుకు భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో శ్రీరాముని శోభయాత్ర కనుల పండుగగా సాగింది. శ్రీరామనవమి సందర్భంగా జిల్లాలోని షాద్ నగర్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, ఎల్ బి నగర్, రాజేంద్ర నగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల కల్వకుర్తి నియోజకవర్గాల్లోని రాజేంద్ర నగర్ జోన్, శంషాబాద్ జోన్, బడంగ్ పేట్, జల్ పల్లి మున్సిపాలిటీ, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్, గండిపేట్, బాలాపూర్, శంషాబాద్, నందిగామ, ఫరూఖ్ నగర్, కొందుర్గు, జిల్లేడు చౌదరి గూడెం, కేశంపేట, తలకొండ పల్లి, ఆమన్ గల్, యాచారం, మంచాల, మొయినాబాద్, చేవెళ్ల, షాబాద్ మండల కేంద్రాల్లోని పలు రామాలయాలు, శ్రీరామ చంద్ర ఆలయాల్లో శ్రీరామనవమి వేడుకలు ఎంతో వైభవంగా ఘనంగా జరిగాయి. అదేవిధంగా పలు ప్రాంతాల్లో శోభయాత్రను హిందుత్వం ఉట్టిపడేలా జైశ్రీరామ్... జై జై శ్రీరామ్ అంటూ యువత జెండాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. అంతేకాకుండా ప్రధానంగా సీతారాముల కళ్యాణం అనంతరం సీతారాముల విగ్రహాలను భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఊరేగించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సీతారాముల కళ్యాణం ఉత్సవంలో పాల్గొన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీలోని రామాలయంలో సీతారాములవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు, అదేవిధంగా షాద్ గర్ నియోజకవర్గం లోని కొన్ని ప్రాంతాల్లో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని సీతారాములకు పట్టు వస్త్రాలను సమర్పించారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీ రామచంద్ర ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యపాల్గొని శ్రీ సీతారాములకు పట్టు వస్త్రాలను సమర్పించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు... శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా నార్సింగి మణికొండ మున్సిపాలిటీలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పి కార్తీక్ రెడ్డి, ఇతర బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజు గోపాల్ గౌడ్, ఇతర నాయకులు ఇన్ మల్లారెడ్డి, వై శ్రీధర్, పి మల్లేష్ యాదవ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, కె హరికిషన్ జి, కొమురయ్య, రాజశేఖర్, కిరణ్ చారి, సందీప్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పలు గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు, భక్తులు శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# రాష్ట్రంలో బీసీల హక్కుల సాధనకై పాదయాత్రకు శ్రీకారం

-ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం..జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్త పాదయాత్ర

-బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర..తీన్మార్ మల్లన్న



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణలో బీసీలకు రాజ్యాధికారాన్ని సాధించడమే లక్ష్యంగా జూన్ 2వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో పాదయాత్ర ను ప్రారంభించనున్నట్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వెల్లడించారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ పాదయాత్రలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని హరిశంకర్ గౌడ్ కీలక పాత్ర పోషించనున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పార్టీ కమిటీలను సమన్వయం చేస్తూ ఈ యాత్ర కొనసాగు తుందని వివరించారు. ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు పటేల్ కృష్ణ, రమేష్ యాదవ్ పాల్గొననున్నట్లు తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కార మార్గాలను రూపొందించడం ప్రధాన ఉద్దేశమని పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు. బీసీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత పెంచడం, వారి హక్కులను సాధించడం కోసం ఈ యాత్ర ఒక ఉద్యమంగా మారుతుందని తెలిపారు. ఈ పాదయాత్ర రాజకీయంగా కీలక పరిణామంగా భావించవచ్చు. తెలంగాణలో బీసీ వర్గాల ఓటు బ్యాంక్ కీలక పాత్ర పోషిస్తుండటంతో, వారి సమస్యలను కేంద్రంగా చేసుకుని పాదయాత్ర చేపట్టడం ద్వారా పార్టీ ప్రజలలో మద్దతు పెంచుకోవాలని చూస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కమిటీల సమన్వయం ద్వారా గ్రౌండ్ స్థాయిలో పార్టీ బలం పెంచుకునే ప్రయత్నంగా ఇది కనిపిస్తోంది. అలాగే, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ సమస్యలను వినడం ద్వారా పార్టీకి విశ్వసనీయత పెరగడం, భవిష్యత్ ఎన్నికల దృష్ట్యా మద్దతు సాధించడం లక్ష్యంగా ఈ యాత్ర కొనసాగనున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 27:ఎల్లారెడ్డి నియోజకవర్గం: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని లింగంపేట్ మండలం బాణాపూర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ గారు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ, శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, ఎల్లారెడ్డి ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు

## గీతంలో డిజిటల్ సాన్నిహిత్యంపై ఆతిథ్య ఉపన్యాసం

-విద్యా పరిశోధనను విపులీకరించిన ప్రొఫెసర్ తేజస్విని నిరంజన



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లో ఆంగ్లం, ఇతర భారత విభాగం ఆధ్వర్యంలో "డిజిటల్ సాన్నిహిత్యం: అంతర్- ఆసియాలో యువతులు" అనే అంశంపై శుక్రవారం ప్రత్యేక ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉపన్యాసాన్ని గీతం సెంటర్ ఫర్ ఏషియన్ స్టడీస్ డైరెక్టర్ ప్రొఫెసర్ తేజస్విని నిరంజన అందించారు. హాంగ్ కాంగ్, సింగపూర్, గ్వాంగ్ జౌ బెంగళూరు నగరాలలో ఆమె నిర్వహించిన బహుళ-ప్రాంతీయ పరిశోధన ఆధారంగా డిజిటల్ మాధ్యమం యువతుల గుర్తింపు, సంబంధాలు, ఆత్మీయతను ఎలా ప్రభావితం చేస్తుందో వివరించారు. నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థలు, వినియోగదారుల సంస్కృతి ప్రభావంతో డిజిటల్ సామాజికత ఎలా రూపుదిద్దు కుంటుందో ఆమె విశ్లేషించారు. ప్రజా-వ్యక్తిగత జీవితాల మధ్య సరిహద్దుల మార్పు, స్మార్ట్ ఫోన్ల కీలక పాత్ర, ఆన్‌లైన్-ఆఫ్‌లైన్ సంబంధాల మార్పులు, భాషా వినియోగం ద్వారా భావోద్వేగ వ్యక్తీకరణలో వచ్చిన పరిణామాలు వంటి అంశాలను ఆమె ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో జీఎస్ హెచ్ఎస్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ థరు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మోండల్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ప్రొఫెసర్ తేజస్విని నిరంజన గీతం సెంటర్ ఫర్ ఏషియన్ స్టడీస్ డైరెక్టర్‌గా సేవలందిస్తున్నారు. హాంకాంగ్‌లోని లింగ్నాన్ విశ్వవిద్యాలయంలో అనుబంధ ప్రొఫెసర్‌గా కూడా ఉన్నారు. సంస్కృతి, సంగీతం, వలసానంతర అధ్యయనాలలో విశిష్ట పండితురాలిగా గుర్తింపు పొందిన ఆమె, అమెరికన్ లిటరరీ ట్రాన్స్‌లేటర్స్ అసోసియేషన్ నుంచి ఫిక్షన్ విభాగంలో జాతీయ అనువాద పురస్కారం అందుకున్నారు.

## రాముని చరిత్ర నేటి యువతకు ఆదర్శం

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ గౌడ్....వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి27(లోకల్ గైడ్ న్యూస్):రాముని జీవన విధానం నేటి యువత ఆదర్శంగా తీసుకొని విలువలతో జీవించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ అన్నారు. హనుమకొండ ప్రశాంత్ నగర్ లో సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఆనాడే రాముడు విలువలతో జీవనం కొనసాగించాడు అని విలువలు నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నరసింహారావు, వైస్ చైర్మన్ కమిటీ సభ్యులు, పురోహితులు సంతోష్ కుమార్ తో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చేతకాని తనంతో శేరిలింగంపల్లిలో కుంటు పడిన అభివృద్ధి

రోజు రోజుకు నియోజకవర్గం వెనుకబాటు

అసెంబ్లీలో స్వయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పనులు జరిగాయి అని చెప్పిన ఎమ్మెల్యే

ఇప్పుడు జరగట్లేదు అని ఆయనే స్వయంగా చెప్పారు

హైటెక్ సిటీలో రోడ్లు మూడు ఏళ్లుగా పెండింగ్

నరకం చూస్తున్న ఐటీ వాసులు, సామాన్యులు

గంగారాం నుంచి అపర్ణ వరకు రోడ్డు పనులు పూర్తి చేయలేని స్థితిలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

టికెట్ ఇచ్చి గెలిపించిన బీఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన ఎమ్మెల్యే గాంధీ

అధికార కాంగ్రెస్ లో చేరినా రూపాయి కూడా అభివృద్ధి చేయలేక ఎమ్మెల్యే విఫలం





వెంటనే శేరిలింగంపల్లి ప్రజలకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ క్షమాపణలు చెప్పాలి

శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ధ్వజం

లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై శేరిలింగంపల్లి దీ=ా పార్టీ ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమస్యలు గాలికి వదిలేసి, పార్టీలు మారి జేబులు నింపుకునే పనులకు ముందు నిలుస్తున్నారు అని ఎదేవా చేశారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చేతకాని తనంతో శేరిలింగంపల్లిలో అభివృద్ధి కుంటుపడింది అన్నారు. రోజు రోజుకు నియోజకవర్గం వెనుకబాటుకు గురి అవుతుంది అన్నారు. అసెంబ్లీలో స్వయంగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పనులు జరిగాయి అని ఎమ్మెల్యే గాంధీ చెప్పిన విషయాన్నీ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు జరగట్లేదు అని ఆయనే స్వయంగా చెప్పారని, నియోజకవర్గం అభివృద్ధి చేయడంలో ఫెయిల్ అయ్యారని చిర్రా రవీందర్ యాదవ్ మండిపడ్డారు. హైటెక్ సిటీలో రోడ్లు మూడు ఏళ్లుగా పెండింగ్ లోనే ఉంచారు అని ఎత్తి చూపారు. ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా ఐటీ ఉద్యోగులు నరకం చూస్తున్నారు అని వెల్లడించారు. అలాగే గంగారాం నుంచి అపర్ణ వరకు రోడ్డు పనులు పూర్తి చేయలేని స్థితిలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ వున్నారు అని మండిపడ్డారు. టికెట్ ఇచ్చి గెలిపించిన బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్యే గాంధీ వెన్నుపోటు పొడిచారని, అధికారం పోగానే కండువాలు మార్చడం ఆయనకు వంట పట్టింది అని ఏద్దేవా చేశారు. అధికార కాంగ్రెస్ లో చేరినా రూపాయి కూడా అభివృద్ధి చేయలేక ఎమ్మెల్యే విఫలం అయ్యారని చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే శేరిలింగంపల్లి ప్రజలకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ క్షమాపణలు చెప్పాలి అని శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు.

## శ్రీరామనవమి సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులు యాత్రికులకు చల్లని పానీయాలు, విశ్రాంతి సౌకర్యాలు

ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయం



భద్రాచలం : లోకల్ గైడ్ :సీతారామనవమి పర్వదినం సందర్భంగా భద్రాచలానికి దేశ నలుమూలల నుండి విచ్చేసిన భక్తులకు భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రసాదాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు నాయకత్వంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు భక్తులకు కదంబం, వడపప్పు, పానకం, తాటి ముంజలు, చల్లటి మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే యాత్రికులు సేదతీరేందుకు టెంట్లు ఏర్పాటు చేసి విశ్రాంతి సౌకర్యాలు కల్పించారు. ఈ సేవా కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చల్లగుల్ల నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వీ ప్రసాద్, కోశాధికారి డి. కృష్ణమూర్తి తదితరులు పుచ్చకాయ ముక్కలు పంపిణీ చేస్తూ ప్రారంభించారు. పట్టణ ప్రముఖులు టి ధనేశ్వరరావు చేతుల మీదుగా పానకం, వడపప్పు, తాటి ముంజల పంపిణీ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముందు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ ఫోటోకు పూల మాలలు వేసి, కొబ్బరికాయ కొట్టి ప్రార్థనలు నిర్వహించారు. ఆర్టీసీ, ఐటీసీ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలు అందించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ వృద్ధులైన రిటైర్డ్ ఉద్యోగులు స్వచ్ఛందంగా ఇలాంటి సేవలు చేయడం ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. భద్రాచలం కీర్తిని దేశవ్యాప్తంగా మరింత పెంచేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఎస్. నారాయణ, టి. ముత్తయ్య, ఎస్. అజయ్ కుమార్, ఎం. హరినాథ్, పి. కోటేశ్వరరావు, మాదిరెడ్డి రామ్మోహనరావు, చంద్రసుబ్బయ్య చౌదరి, ఎస్. రాజబాబు, జగన్మోహనరావు తదితరులతో పాటు మహిళలు శ్రీమతి దారా నళిని, శ్రీమతి శిరీష, శ్రీమతి కళావతి, ఇతరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతలో ముందున్న గ్రామ యువత


యువతకు అభినందించినలు ప్రశంసలు



చర్ల : లోకల్ గైడ్ : గొమ్ముగూడెం గ్రామానికి చెందిన కొప్పుల గంగాధర్ (45) అనారోగ్య సమస్యతో మరణించారు. ఆయన కుటుంబం ఆర్థికంగా బలహీన స్థితిలో ఉండడంతో, దహన సంస్కారాల కోసం గొమ్ముగూడెం యువత కలిసి రూ 7,500 లు ఆర్థిక సహాయం అందించారు. గ్రామ యువత చేస్తున్న ఈ సేవా కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.గతంలో కూడా "మీకోసం మేమున్నాం" కమిటీ ద్వారా గొమ్ముగూడెం గ్రామానికి చెందిన సంతపూరి సతీష్ అనేక మందికి సహాయ సహకారాలు అందించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా గొమ్ముగూడెం యువత సేవలను బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు హృదయపూర్వకంగా అభినందించారు.

## రంగంలో దిగిన చైర్ పర్సన్ కొండా శ్వేత

తెల్లవారు జామున ఆకస్మిక తనిఖీ




నారాయణపేట మార్చి 27లోకల్ గైడ్ : :నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా కొండా శ్వేత సత్యయాదవ్ ఈనెల 25న బాధ్యతలు చేపట్టారు.ఆవెంటనే ఆమె రంగంలోకి దిగి పారిశు ధ్యంపై దృష్టి పెట్టి శుక్రవారం తెల్లవారు జామున ఆకస్మిక తనిఖీ చేశారు. మున్సిపలిటి శానిటేషన్ విభాగం పని తీరును తెలుసుకో వడానికి ఉదయం 5 గం లకు మున్సి పాలిటీకి చేరుకొని సిబ్బంది హాజరును పరిశీలించారు. చైర్ పర్సన్ ప్రధానం గా పట్టణంలోని ప్రధాన రహదా రులను శుభ్రపరచడంలో శ్రద్ధ చూపాలని సిబ్బందినీ ఆదేశించారు. అలాగే పట్ట ణంలో శానిటేషన్ విభాగం పనితీరు మరింత బాగుండా లని లేకుంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.ఆమెతో పాటు వైస్ చైర్ పర్సన్ మంజుల,బిజెపి నాయకులు సత్య యాదవ్ జి ఆర్ రెడ్డి పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా



ఖమ్మం జిల్లా,కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 27: సింగరేణి మండల పరిధిలోగల గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగాయి. గ్రామ గ్రామాన గల రామాలయాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవంను నిర్వాహకులు అత్యంత భక్తిశ్రద్ధలత , వైభవంగా జరిపించారు . రాముడు సీతమ్మను మనువాడిన ఘట్టాన్ని గ్రామస్తులంతా కనులార తిలకించారు.శ్రీరామనవమిగా పిలువబడే ఈ పండుగ ప్రజల మధ్య ఐక్యతను చాటడమే కాకుండా , రాముని ఆదర్శాలను గుర్తుచేస్తూ ఆధ్యాత్మికతతో గ్రామాలన్నీ పులకించిపోయాయి . పలువురు దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు . రామాలయ ప్రాంగణాలలో గల చలువ పందిరిలలో భక్తులకు పులిహోర , అన్నదానం కార్యక్రమం , బెల్లం పానకాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు .

## శ్రీరామనవమి సందర్బంగా పలు కాలనీల్లో జరిగిన సీతారాముల వారి కళ్యాణ వేడుకలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్...





లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 27:ఈ కార్యక్రమాల్లో వైస్ చైర్ పర్సన్ కాసార్ల గోదావరి స్వామి,కళ్లెం సావిత్రి సత్యం,కాళ్ళ రాజమణి గణేష్,గడ్డమిది మహేష్,నిట్టు గంగాధర్, మామిడకా అంజయ్య,బంగారు దాసు,దిలీప్,ప్రేమ్ ఇటుకలా శ్రీనివాస్,నాగరాజు,పలువురు పాల్గొన్నారు....

## భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కమిటీకి సన్మానం.



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి27(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ రామన్నపేట లోని డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేశాయిపేట రోడ్డు ,మర్రి వెంకటయ్య కాలనీ రోడ్ నెంబర్ 3 లో బాలాజీ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అక్కడి ప్రాంతంలో శ్రీరాముల కల్యాణ వేడుకలను అత్యంత వైభవంగా వేదమంత్రోత్సాహాలతో వేలాది మంది భక్తులు పురుషులు ,మహిళలు,పిల్లలు వృద్ధులు అత్యంత ఉత్సాహంతో వేడుకగా విగ్రహాలను కోలాటాలతో ఆటపాటలతో వివిధ భంగిమల రూపములతో



దేవత విగ్రహాలను తీసుకుని వచ్చి బ్రాహ్మణులచే వైభవంగా సీతారాముల కళ్యాణం శాస్త్ర యుక్తంగా వేద బ్రాహ్మణులతో నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ట్రస్ట్ దేవస్థాన కమిటీ ఫౌండర్. జె ఎస్ వి ప్రకాష్, ప్రెసిడెంట్ కె, నరేందర్, సెక్రెటరీ ఎన్. రాంబాబు, ట్రెజరర్ బి.జీవన్ కుమార్ లను ఘనంగా శాలువా, బొకేలతో సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సీతారాముల కళ్యాణం ఇప్పటి వారికి, భావితరాల వారికి స్ఫూర్తిని ఇస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఎంతోమంది దంపతులు చిన్న చిన్న విషయానికే భావోద్వేగానికి లోనై వారి యొక్క జీవితాలను సంసారాలను నిష్ప్రయోజనం చేసుకోవడం మనం నిత్యం చూస్తూనే ఉన్నాం అన్నారు. సీతారాముల జంటను మనం స్ఫూర్తిగా తీసుకొని,12 సంవత్సరాలు సీత వనవాసం వెళ్లిన సందర్భంలో రాముడు అనుభవించిన బాధ అనేది మరువలేనిది. అలా కాకుండా భార్య భర్తల సంబంధం సమన్వయంతో సహజనం గడపాలని అన్నారు. అలాగే కళ్యాణం మనకు సంస్కృతిని, సంప్రదాయాన్ని, మనుషుల మధ్యన ఉన్న అనుబంధాన్ని పెంపొందించడానికి మార్గదర్శకం గా భావించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, నల్ల సత్యనారాయణ, కె. సూరయ్య, సంజీవ్, రాంబాబు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి27(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ బాలసముద్రంలో మల్లికాంబ మనోవికాస కేంద్రంలో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మానసిక దివ్యాంగులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం




అన్నదానం కార్యక్రమంలో భాగంగా భోజనాలను వడ్డించారు. దివ్యాంగులతో స్నేహపూర్వకంగా మెలిగి, వారికి మనో ధైర్యం కనిపించి ఆత్మవిశ్వాసం నింపేలా మాట్లాడారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా మానసిక దివ్యాంగుల సంరక్షణ, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని, అలాగే పండుగల సందర్భాల్లో అనాథలు, దివ్యాంగులు, అవసరమైన వారికి తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని పేర్కొంటూ, శ్రీరామ నవమి సందేశం అయిన ధర్మం, న్యాయం, సేవా భావాన్ని జీవితంలో ఆచరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామలీల, సిబ్బంది తో పాటు స్థానిక ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజంపేట బస్టాడ్ చౌరస్తాలోలిఅవగాహనా సదస్సు




లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 27: సైబర్ నేరాలు ఝూ లు ఎవరికీ చెప్పవద్దని వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మైనర్లు వాహనాలు నడపడ వద్దని త్రిబుల్ రైడింగ్ హెల్మెట్ ఉపయోగంపై డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని గౌరవనీయులు కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ.ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ గారి ఆదేశానుసారం గౌరవ రాజంపేట సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ.చీ.రాజు సార్



చూచన మేరకు పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమంలి సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం తగు జాగ్రతలు తీసుకువాలని కార్యక్రమం చేయనైనది పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి పిసి.సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.ఈకార్యక్రమంలో కామారెడ్డి షి టీమ్ సభ్యులు ౹ాజ.భూమయ్య. రాజంపేట హెడ్ కానిస్టేబుల్ శ్రీ.ఖ.రమేష్ గారు ఫుల్ సింగ్ మరియు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులు మహిళలు పురుషులు ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు

# పలుచోట్ల శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

నేలకొండపల్లి భక్త రామదాసు ధ్యాన మందిరంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి హాజరై, పలుచోట్ల అన్నదానం కార్యక్రమాలు ప్రారంభించిన రామ సహాయం

పాల్గొన్న మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, తదితర నాయకులు



ఖమ్మం/నేలకొండపల్లి: లోకల్ గైడ్ :శ్రీరామనవమి సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జిల్లాలో పలు ప్రాంతాల్లో శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో పాల్గొని భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు. ఖమ్మం నగరంలో..: శ్రీనగర్ కాలనీ 7, 18 డివిజన్లలో, సాయి గణేష్ నగర్‌లలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి హాజరై పూజల్లో పాల్గొన్నారు. నేలకొండపల్లిలోని ప్రసిద్ధ భక్త రామదాసు ధ్యాన మందిరంలో.. జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని సీతారాములకు మంగళ హారతులు సమర్పించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించగా, ఎంపీ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని అందజేశారు. పిల్లలు, మహిళలు, వృద్ధులతో మమేకమై వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు, నాచేపల్లి, మంగాపురం గ్రామాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని, అన్నదానాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..: భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇటువంటి పండుగలు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

### రెండు కుటుంబాలకు ఎంపీ పరామర్శ:

నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావుకు ఇటీవల మోకాలి ఆపరేషన్ జరగగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం వివరాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాకా శ్రీనాథ్ తండ్రి వాకా రంగయ్య ఇటీవల మరణించగా.. ఎంపీ వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమాల్లో...: ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిన అనిత, కార్పొరేటర్ నీరజ, కౌన్సిలర్ వెంకటరెడ్డి, మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, కొప్పుల చంద్రశేఖర్, నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న,



బొడ్డు బొందయ్య, టీపీసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, విప్లవ్, ఎనగండ్ల నాగేశ్వరరావు, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ, అయోధ్య, నాగ ప్రసాద్, పలువురు సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ అక్షర హై స్కూల్ గుర్తింపు వెంటనే రద్దు చేయాలి

బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుంది

ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ




వనపర్తి జిల్లా (లోకల్ గైడ్) మార్చ్ 27వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ అక్షర హై స్కూల్‌లో మైనార్టీ విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనను ఎమ్మార్పీఎస్, కుల సంఘాలు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ సంఘటన వెలుగులోకి రాకుండా పాఠశాల యాజమాన్యం దాచిపెట్టడం అత్యంత ఘోరమైన చర్యగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ,ఈరపాగా గోవింద్ కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, సంఘటనపై ఎమ్మార్పీఎస్ బృందం, కెఎన్‌పీఎస్ మరియు హ్యూమన్ రైట్స్ సంఘాల ప్రతినిధులు కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పినట్లు తెలిపారు. నిందితుడు ఎంతటి వాడైనా సరే, అతనిపై మరియు యాజమాన్యంపై వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మార్చి 23న జరిగిన ఈ ఘటనను పోలీసులకు సమాచారం ఇవ్వకుండా యాజమాన్యం దాచిపెట్టడం కూడా ఒక పెద్ద నేరమని పేర్కొన్నారు. దీనిపై యాజమాన్యంపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించి న్యాయం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత విద్యాధికారులు వెంటనే జోక్యం చేసుకొని శ్రీ అక్షర హై స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

### డిమాండ్లు:

నిందితుడిపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలిశ్రీ అక్షర హై స్కూల్ గుర్తింపును వెంటనే రద్దు చేయాలిబాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం మరియు రక్షణ కల్పించాలిబాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేంతవరకు ఎమ్మార్పీఎస్, కుల సంఘాలు ప్రజా సంఘాల పోరాటం కొనసాగుతుంది. తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరుషరాముడు మాదిగ, హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ గద్వాల ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు గోవిందు మాదిగ, బండారి విష్ణు మాదిగ, కొమ్ము గోపాల్ మాదిగ, మహేష్ మాదిగ, బి ఆర్ఎస్ జిల్లా యువనేత రాహుల్ రాజేష్ , తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా పాల్గొని పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పణ

భక్తుల తాకిడితో కిక్కిరిసిన భద్రాద్రి క్షేత్రం

రూ. 351 కోట్లతో ఆలయ విస్తరణ తొలిదశ పనులకు శంకుస్థాపన చేసిన సీఎం





భద్రాచలం : లోకల్ గైడ్ :శ్రీరామనవమి వేడుకల సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా ఈ మహోత్సవంలో పాల్గొన్నారు.భద్రాచలం మిథిలా స్టేడియంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం వేలాది భక్తుల సమక్షంలో అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.మిథిలా స్టేడియంలో శ్రీ రామచంద్రస్వామి, సీతమ్మ వారికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు, అలంకరణలు నిర్వహించి కళ్యాణాన్ని వైభవంగా కొనసాగించారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా అన్ని కార్యక్రమాలను నిర్వహించారు.భద్రాచలం ఆలయం సర్వాంగ సుందరంగా అలంకరించబడగా, భక్తుల రాకపోకలతో క్షేత్రం కిక్కిరిసిపోయింది. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం కోసం భారీగా చేరుకున్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. త్రాగునీరు, అన్నప్రసాదం, వైద్య శిబిరాలు, భద్రతా





ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఉదయం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రూ. 351 కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, న్యాయమూర్తులు, ఎండోమెంట్స్ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, ఇతర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు మరియు లక్షలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతా రామమయం...!
# కమనీయం..రమనీయం రాములోరి కళ్యాణోత్సవం

**శంషాబాద్ పట్టణంతో పాటు మండలంలోని ప్రధానాలయాలు, గ్రామాలలో వేడుకగా శ్రీరామనవమి**




శంషాబాద్ , మార్చి 27; ( లోకల్ గైడ్):కమనీయం... కమనీయం... సీతారాముల కళ్యాణం... ఎటు చూసినా జైశ్రీరామ్... జై జై రామా జానకి రామ.... రామనామ స్మరణలతో నాలుగు దిక్కులు మార్మోరగినవి. శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం శంషాబాద్ పట్టణంతో పాటు మండలంలోని ప్రధాన ఆలయాలు, ఆయా గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్కూడ పరిధిలోని అమ్మపల్లి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించారు. చిన్న గోల్కొండ లోని చెన్నకేశవాలయం, రామంజపూర్ ,కావేలిగూడా, పెద్ద షాపూర్, పాలమాకుల, పెద్దతోపురా, ముచ్చింతల్, శంకరాపూర్, గొల్లపల్లి, శంషాబాద్ లోని వెంకటేశ్వర దేవాలయము, సిద్ధాంతి మధురానగర్ , ఆర్.బి నగర్, ఎయిర్పోర్ట్ కాలనీ, రాల్లగూడ తదితర ప్రాంతాలలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరిగింది. పల్లకి సేవలు, అన్నదానాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణం లోక కళ్యాణం కోసమే; ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. భక్తిశ్రద్ధలతో ప్రతి ఏటా శ్రీరామనవమి సందర్భంగా జరుపుకునే సీతారాముల కళ్యాణం ఉత్సవాలు లోక కళ్యాణం కోసమేనని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. అమ్మపల్లి శ్రీరామనవ వేడుకల్లో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానవ మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితానికి శ్రీరాముని జీవితము ఆదర్శప్రాయమని తెలియజేశారు.

# దేవాదుల పంపు హౌస్ ను పరిశీలించిన జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి కాంతారావు



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి27(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్ తోపాటు ధర్మసాగర్ లోని రిజర్వాయర్, సౌత్ మెయిన్ కెనాల్ ను కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి ఎల్ కాంతారావు శుక్రవారం సందర్శించారు. దేవన్నపేట పంప్ హౌస్, ధర్మసాగర్ సౌత్ మెయిన్ కెనాల్ వివరాలను అధికారులు కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి కి వివరించారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి ఎల్ కాంతారావు అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్ అండ్ అర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ సీనియర్ జాయింట్ కమిషనర్ కుల్దీప్ సింగ్, సిడబ్ల్యుసి డైరెక్టర్ శ్రీనివాస్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఇఎన్సీ జనరల్ రమేష్ బాబు, చీఫ్ ఇంజనీర్ సుధీర్, ఇరిగేషన్ ఎస్ ఈ రాం ప్రసాద్, ఈఈలు సీతారాం,మంగీలాల్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, జిల్లా సాగునీటిపారుదల శాఖ అధికారి రామ్మోహన్, మెగా ప్రాజెక్టు మేనేజర్ తిరుపతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం ఆలయ తొలి దశ అభివృద్ధి పూర్తి : మంత్రి కొండా సురేఖ

అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం



భద్రాచలం : లోకల్ గైడ్ :గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం తొలి దశ అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.శుక్రవారం భద్రాచలంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అనంతరం మంత్రి కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ, భద్రాచలంలోని శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి విశేష ప్రాముఖ్యత ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఈ మహోత్సవాన్ని వీక్షిస్తారని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడవ సంవత్సరం మంత్రిగా ఈ వేడుకల్లో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, డిప్యూటీ సీఎం మరియు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అవసరమైన భూసేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని తొలి విడతగా రూ.351 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. గోదావరి పుష్కరాల సమయానికి ప్రస్తుత అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు దేవాదాయ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం రెండో విడత నిధులను విడుదల చేసి, కృష్ణ పుష్కరాల నాటికి పూర్తి స్థాయి అభివృద్ధి పనులు పూర్తిచేస్తామని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులందరికీ శ్రీ రామచంద్ర స్వామి ఆశీస్సులు కలగాలని, ప్రజా ప్రభుత్వానికి శక్తి ప్రసాదించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు దీవించాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చట హనుమాన్ దేవాలయకమిటీ ఏకగ్రీవం





శంషాబాద్ , మార్చ్ 27 (లోకల్ గైడ్); శంషాబాద్ మండలం ముచ్చంతల్ హనుమాన్ దేవాలయ కమిటీ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా జరిగింది. కమిటీ చైర్మన్గా కార్ కొండ ప్రదీప్, ఉపాధ్యక్షులుగా భాను రాజ్ కుమార్, చాకలి చంద్రయ్య ,భాను కుమార్, కందూరు సురేందర్,బీర్ల ప్రదీప్ రాజ్, జనరల్ సెక్రెటరీగా అల్లం జనార్దన్, కోశాధికారిగా కడల రాజు ఎంపికయ్యారు. గ్రామ సర్పంచ్ సుభాష్ ,ఉపసర్పంచ్ పాండు, పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో కమిటీ నియామకం జరిగింది. బాధ్యతల అప్పగించారు.

# పిచ్చి మొక్కలకు గుడ్‌బై సాఫీగా మారిన రహదారి.

**- డివైడర్ పక్కన పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు.- వాహనదారులకు ఊరట, ప్రమాదాలకు చెక్.**

**- పంచాయతీ సిబ్బంది ప్రత్యేక చర్యలు.- హర్షం వ్యక్తం చేసిన స్థానికులు.**

లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంబడి డివైడర్ పక్కకు అడ్డంగా పెరిగిన పిచ్చి మొక్కలను కూలీలతో తొలగించారు. ఈ మొక్కలు రాకపోకలకు, పాదచారులకు తీవ్ర ఆటంకం కలిగించడంతో పాటు ప్రమాదాలకు కారణమవుతున్నాయని, గ్రామ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, కారోబార్ నర్సిరెడ్డి సమస్యను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ..రోడ్డు పక్కన పెరిగిన పిచ్చి మొక్కలు గత కొద్ది రోజుల నుంచి అసౌకర్యంగా కనిపించడంతో వాటిని తొలగించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.కాబట్టి స్థానిక ప్రజలు, వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు పిచ్చి మొక్కలను తొలగించామని తెలిపారు. అంతేకాకుండా శుభ్రత, భద్రతను మెరుగుపరచడానికి గ్రామంలో ఎక్కడ పిచ్చి మొక్కలు కనిపించిన తక్షణమే వాటిని తొలగించేందుకు తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవములు

రామల సునీతకార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనర్...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి27(లోకల్ గైడ్ న్యూస్):తొమ్మిదవ రోజు కార్యక్రమాలలో శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపబడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జపహూమార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి గులాబీ పూలతో లక్షపుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. ఈ రోజు అమ్మవారికి జరుపబడిన లక్షపుష్పార్చన ఉభయదాతలు వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి-నీలిమ దంపతుల సౌజన్యంతో నిర్వహింపబడింది. ఆలయానికి విచ్చేసిన ఎం.ఎల్.ఏ రాజేందర్ రెడ్డి కి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ధర్మకర్తల



మండలి చైర్మన్ డావ శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్త గాండ్ల స్రవంతి, పాలడుగుల ఆంజనేయులు, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. తొలుతగా అమ్మవారికి పూజాదికములు నిర్వహించి ఈ రోజు లక్ష పుష్పార్చనకు ఉభయదాతలైన ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి కి లక్షపుష్పార్చన క్రతువు నిర్వహింజేశారు. అనంతరం అమ్మవారికి పుష్పాలను వెదురుబుట్టలలో తీసుకొని అర్చన నిర్వహింపజేశారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ రోజు శుక్రవారం కావడంతో భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు.ఈ రోజు శ్రీరామ నవమి అట్లాగే దశమహావిద్యలలో జగన్మాతయొక్క రెండవ అవతారమైన తారా జన్మోత్సవం. కృష్ణస్తుకాళికాసాక్షాత్ రామమూర్తిశ్చతారిని అని శాక్త్యాగమం చెబుతోంది అనగా కృష్ణుడు సాక్షాత్తు కాళికయని, రాముడు తార అని అర్థం. ఈ వసంత నవరాత్రులలో తొమ్మిది రోజులు అమ్మవారి నిత్యాహ్నికం, శ్రీ చక్రార్చనతోపాటు తారా సపర్యాక్రమం విశేషంగా నిర్వర్తించబడింది. ఈ రోజు ఉదయం భద్రకాళీ క్షేత్రంలోని హనుమదాలయంలోని హనుమత్సీతారామలక్ష్మణులకు హనుమదాలయ అర్చకులు బ్రహ్మశ్రీ పాకాల సంతోష్ శర్మ విశేష అభిషేక, అర్చనాదులు నిర్వహించారు. అనంతరం శ్రీరామ జన్మోత్సవం నిర్వహింపబడి శ్రీరామ వరివస్యా చండీ హవనం, మహాపూర్ణాహుతి నిర్వహింపబడటంతో గత తొమ్మిది. రోజులుగా ఎంతో మహావైభంగా, పవితంగా నిర్వహింపబడిన వసంత నవరాత మహోత్సవముల పూర్తి అయినాయి. సాయంకాలం గం॥ 7-00 లకు శ్రీ సీతారామ కళ్యాణం అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగా ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యవమున దేవాలయ స్నపన మండపంలో నిర్వహించబడింది. ఈ కళ్యాణంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ రోజుతో వసంత నవరాత్ర మహోత్సవములు ముగిశాయని ఆలయ ఈఓ రామల సునీత తెలిపారు.అలాగే శుక్రవారం రోజున ఆలయానికి విచ్చేసిన ప్రముఖులలో తెలంగాణా శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి , మాజీ వ్యవసాయ కార్పోరేషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఉన్నారు. ఆలయానికి విచ్చేసిన ఎం.ఎల్.సి కి ఆలయ ధర్మకర్తలు శ్రీయుతులు తొనుపునూరి వీరన్న, జారతి వెంకటేశ్వర్లు, తొగరు క్రాంతి, మూగా శ్రీనివాసరావులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజానంతరం మహామండపంలో ఎం.ఎల్.సి శ్రీనివాస రెడ్డికి మహదాశీర్వచనం నిర్వహించారు. ఆలయంలో ఎండ తాకిడికి భక్తుల ఇబ్బందిని గమనించిన శ్రీనివాస్ రెడ్డి వెంటనే శాశ్వత ప్రాతిపదికన జర్మన్ పెండల్స్ టెంట్లు వేయించమని అందుకు అయ్యే ఖర్చు పదిలక్షల రూపాయలు తమ విరాళంతో జరిపించమని ధర్మకర్తలను కోరారు. ధర్మకర్తలు 10 రోజులలో పని పూర్తి చేయించగలమని శ్రీనివాసరెడ్డికి హామి ఇచ్చారు.ఈ ఆలయంలో భక్తులు స్వయంగా కుంకుమార్చనలు విశేషంగా లక్ష కుంకుమార్చనలు స్వయంగా జరుపుకోవడానికి వీలుగా అమ్మవారి యొక్క పాదపద్మాలను పంచలోహాలతో తమిళనాడులో చేయించి తన పరివారం విరాళంగా వరంగల్ మహానగర ప్రముఖ వ్యాపారవేత్త వితరణశీలి బాకరాజు చంద్రశేఖర్రావు- రాజశ్రీ దంపతులు ఈ రోజు ఆలయానికి సమర్పించారు. వాటికి అగ్యుత్తారణాదికములు జరిపించి పాదుకా ప్రతిష్ఠా సుప్రసిద్ధ ఆగమ శాస్త్ర పండితులు గణేశ ఆత్రేయ శర్మ నేతృత్వంలో జరుపబడిన అనంతరం ఆలయ అధికారులకు అందజేశారు. గత తొమ్మిది రోజులుగా వసంత నవరాత్రి మహోత్సవములను కవర్ చేసినటువంటి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారికి ఆలయ ఈవో రామల సునీత ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# కళ్యాణోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ,ఆర్టిఐ కమిషనర్




తుర్కపల్లి, మార్చి 27( లోకల్ గైడ్)తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమల వెంకటేశం, దేవాలయ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్, పెండెం శ్రీనివాస్, ఎలగల రాజయ్య ,ఆకుల దేవయ్య, ఆగ చారి, కట్కూరి వెంకటేష్, కందుకూరి బాల్రాజ్, బొల్లారం జగదీష్, కందుకూరి లక్ష్మణ్ ,ఆకుల వెంకటేష్, పాముల రాజు గౌడ్,,గుండెబోయిన బలరాం ,అరిగే మైపాల్,ఆకుల సైదులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో బెల్ట్ షాపులపై పోలీసుల కఠిన చర్యలు నలుగురిపై కేసులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఆదేశాల మేరకు జిల్లాలో అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక బృందాలు చేపట్టిన తనిఖీల్లో కుకునూరుపల్లి, కొమురవెల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో నాలుగు బెల్ట్ షాపులు బయటపడ్డాయి. ఈ దాడుల్లో నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు.కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగోల్ గ్రామంలో రెండు బెల్ట్ షాపులను గుర్తించి ముష్ణం సురేష్, నరసింహులు అనే ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. అలాగే కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గురువన్నపేట గ్రామంలో నిర్వహించిన దాడుల్లో బుడిగె రాములు, బ్రాహ్మణపల్లి కనకయ్యపై కేసులు నమోదు చేశారు.ఎక్సైజ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో బెల్ట్ షాపులపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. అక్రమ మద్యం విక్రయాలపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.యువత మద్యం వ్యసనానికి దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. గ్రామాల్లో మద్యపానం తగ్గించేందుకు గ్రామ పెద్దలు చొరవ తీసుకోవాలని కోరారు.అదేవిధంగా, యువత ఉపాధి అవకాశాల కోసం “సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్రమెగా జాబ్ మేళా” కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 100 కంపెనీలు భాగస్వామ్యం కావడం జరిగిందని, యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ అభ్యర్థుల కోసం ప్రత్యేక శారీరక శిక్షణ కూడా అందించనున్నట్లు తెలిపారు.చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని సీపీ రష్మీ పెరుమాళ్ కోరారు.



# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం కార్యక్రమం



ఖమ్మం: లోకల్ గైడ్ : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అగ్రహారంలో థంసలాపురంలో అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం మహోత్సవం డివిజన పరిధిలో కార్పొరేటర్ ఆలయ కమిటీ మెంబర్లు అందరూ ఉత్సాహంగా శ్రీ సీతారామ కళ్యాణ ఘనంగా జరుపుకున్నారు డివిజన్ పరిధిలో కార్పొరేటర్ మేడారు వెంకటేశ్వరరావు, ఆళ్ల అంజిరెడ్డి శిరీష, గ్రామంలోని వివిధ కుటుంబాలు కళ్యాణ మహోత్సవం తిలకించిన భక్తులందరికీ శ్రీ రామచంద్ర స్వామి ఆశీస్సులు కలగాలని ప్రజాప్రతిని శక్తి ప్రసాదించి ప్రజలకు



మెరుగైన సేవలు అందించేందుకు దీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు సంబంధిత ఆలయ కమిటీ,, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు కార్పొరేట్ మేడారం వెంకటేశ్వరరావు,ఆళ్ల అంజిరెడ్డి, మరియు ఆలయ కమిటీ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# శ్రీ చైతన్య స్కూల్‌లో ‘అరైవ్-అలైవ్’ రోడ్డు భద్రత అవగాహన సదస్సు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట పట్టణ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ‘అరైవ్-అలైవ్’ రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీ చైతన్య రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఎస్.ఐ విజయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు గుర్తులను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. 18 ఏళ్లలోపు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, దీనివల్ల ప్రాణాపాయం తో పాటు తల్లిదండ్రులకు జరిమానాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవడం తప్పనిసరని సూచించారు. చిన్నతనం నుంచే రోడ్డు భద్రతా నియమాలను అలవర్చుకుని మైనర్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.



# కన్నుల పండువగా కళ్యాణ మహోత్సవం శ్రీ సీతారాముల కళ్యాణం అశేష భక్తజన సందోహం మధ్య తంగెళ్లపల్లిలో రాములోరి కళ్యాణం

**పాల్గొన్న గ్రామ అతిరథ మహారథులు భక్త జన సంద్రాన్ని తలపించిన దృశ్యం**




లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు:ఈరోజు శ్రీరామనవమి పండగ పురస్కరించుకొని తంగెళ్లపల్లి ఆంజనేయస్వామి దేవాలయం సన్నిధిలో శ్రీ శ్రీ శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభోగంగా భక్తజన కోలాహలంలో జరిగినది. దేదీప్యమానమైన శ్రీశ్రీశ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని తిలకించి, ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాముల ఆశీర్వాదం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించడమైనదిఉదయం శ్రీ ఆంజనేయ స్వామి చంద్రం అలంకరణ పూజ తో మొదలై హోమం లో పాల్గొని తదుపరి శ్రీ సీతా రాముల కళ్యాణం కార్యక్రమం వైభవంగా కొనసాగింది సీతమ్మ తల్లి గారి తరపున కన్యాదాన సేవ శ్రీ చెక్కల అన్నపూర్ణ శ్రీశైలం ముదిరాజ్ చేయగా శ్రీ రాముని తరపున శ్రీ అంజమ్మ బాలరాజ్ పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమం ఆద్యంతం భక్తి పారవశ్యంతో కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని మొక్కులు తీర్చుకొని స్వామి వారి ఆశీస్సులు పొందారు అలాగే తమ వంతు కట్నాలు చెల్లించి తమ కుటుంబ సభ్యులకు ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఎదిరా రామకృష్ణ,కుమ్మరి బాల్ రాజ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం, జర్నలిస్టు వెంకటేష్ గౌడ్, చెక్కల శ్రీనివాస్, పులిందర్ రెడ్డి,శీలం బాల్ రాజ్, నెర్ర బాల్ రాజ్, పెరుమాళ్ రెడ్డి, చెక్కల పవన్ , చెక్కల ప్రవీణ్, నిరాటి అశోక్, మంగలి సాయిలు,నాగేష్,యాదగిరి, రాజు, నర్సింలు , షావుకు శ్రీశైలం,సత్యనారాయణ రెడ్డి, మల్లారెడ్డి ఘనపురం, బుర్ర రవీందర్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు బేగరి శేఖర్, రాఘవేందర్ రెడ్డి,దొడ్ల హరీష్ రెడ్డి చెక్కల లక్మయ్య, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ గౌడ్,చాకలి వెంకటయ్య, చాకలి నర్సింలు, చాకలి రాములు, చంద్రయ్య చెక్కల దశరథం , కూర యాదగిరి, దివిటి రామకృష్ణ, దివిటి చంద్రయ్య, గొల్ల క్రిష్ణయ్య,దివిటి రాము, తదితర యువకులు మరియు పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రాములోరి గుట్ట మీద శ్రీ సీతా రాముల కళ్యాణం

**కళ్యాణానికి హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,**

**హాజరైన పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి,**

**హాజరైన రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి**



తుర్కపల్లి మార్చి 27 (లోకల్ గైడ్) తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారాముల గుట్ట మీద శ్రీ సీతా రాముల కళ్యాణం పత్తిపాటి వంశస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఉదయం కళ్యాణ విగ్రహాలను అలంకరించి గరుడ వాహనం మీద శ్రీ రాముల గుట్టకు తీసుకువెళ్ళారు. అనంతరం స్వామి వారిని ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి, కళ్యాణ తంతును కన్నుల పండుగగా, కమనీయంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు. తుర్కపల్లి ప్రాంతమంతా హరే రామ నామ జపంతో, జైశ్రీరామ్ అని మారుమోగింది. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆర్టీఐ కమిషనర్ బొరెడ్డి అయోధ్య రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ,టీపీసీసీ వైస్ ప్రసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, కళ్యాణ మూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పత్తిపాటి వంశస్తులు,గ్రామస్తులు గ్రామ పంచాయతీ పాలకవర్గం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెంజర్లలో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం.

స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు సమర్పణ

కళ్యాణం లో పాల్గొన్న సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ దంపతులు,మాజీ పిఏసిఎస్ చైర్మన్ మామిడి జనార్దన్ రెడ్డి దంపతులు



లోకల్ గైడ్ కొత్తూరు.: శ్రీరామనవమి పురస్కరించుకొని కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో సీతారాముల విగ్రహాలను చూడముచ్చటగా అలంకరించి కళ్యాణంలో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ దంపతులు,మాజీ పిఏసిఎస్ చైర్మన్ మామిడి జనార్దన్ రెడ్డి దంపతులు పాల్గొని ముత్యాల తలంబ్రాలతో సాగిన ఈ కల్యాణ ఘట్టం భక్తులకు కనువిందు చేసింది.ఈ మహత్తర కార్యక్రమానికి భక్తజనసంద్రం పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవంలో భాగస్వాములు అయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ..ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను,శాంతిని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు.ఆ సీతారాముల దయతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి,మామిడి విక్రమ్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్,దామోదర్ రెడ్డి,దేశాల రమేష్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం





జనగామ టౌన్ ( లోకల్ గైడ్ ) :- జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో రాములోరి కళ్యాణాన్ని గ్రామస్తులు అందరూ ముకుమ్మడిగా పాల్గొని ఆలయ అర్చకులు శివ సాయి ఆచార్యుల కరకమలములచే శ్రీ ఆంజనేయ లక్ష్మణ సమేత సీతారామచంద్రుల కళ్యాణాన్ని గ్రామ సర్పంచ్ గడ్డం జోజి అనిత దంపతులు మరియు గ్రామ పెద్దలు దీగోజు సాంబ చారి అనిత, పర్వత నర్సయ్య కర్ణమ్మ, కాంటే వాడ రజిత మహేందర్ దంపతులు స్వామివారి కల్యాణంలో పాల్గొనగా గ్రామ ఉప సర్పంచ్ పర్వత సుమన్ రావు, వార్డ్ మెంబర్లు బైరగోని బాలరాజు గౌడ్ , బైరగోని రుక్కమ్మ , అనుముల రాణి, కొలిపాక రోజా, కొత్తపల్లి భారతి, మాజీ సర్పంచ్ మడికంటి మాధవి మధు, మరియు గ్రామ పెద్దలు, యువకులు మహిళలు మరియు భక్త మహాశయుల పర్యవేక్షణలో అంగరంగ మహా వైభవంగా కళ్యాణం జరిపించి తదనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది

## వైభవంగా సీతారాముల కళ్యాణం.

- భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణ మహోత్సవం.
- హనుమాన్ దేవాలయంలో పోటెత్తిన భక్తులు.
- అల్లెంకల రవి కుటుంబం ఆధ్వర్యంలో వేడుకలు.



లోకల్ గైడ్/తాండూర్: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దేముల్ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన అల్లెంకల రవి కుటుంబం ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చి సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో తిలకించారు.మధ్యాహ్నం 12:05 గంటలకు అభిజిత్ లగ్న పుష్యరాంశ సుముహూర్తమున అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య సీతమ్మ వారిని రామయ్యకు ధారపోశారు. కల్యాణ ఘట్టాన్ని తిలకించిన భక్తులు 'జై శ్రీరామ్' నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా అల్లెంకల రవి మాట్లాడుతూ... లోక కల్యాణం కోసం జరిగిన ఈ పవిత్ర క్రతువులో పాల్గొనడం అదృష్టమని, రామయ్య ఆశీస్సులతో పెద్దేముల్ గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఈ సంవత్సరం పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వృద్ధులు, మహిళలు ,యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో మరుగుదొడ్లు లేక ప్రయాణికుల అవస్థలు.

- కనీస సదుపాయాలు లేని వైనం.
- ప్రయాణికుల ఇబ్బందులు పట్టించుకోని అధికారులు.



లోకల్ గైడ్/బంట్వారం:వికారాబాద్ జిల్లా బంట్వారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో కనీస సదుపాయాల కొరత తీవ్రంగా కనిపిస్తోంది. ముఖ్యంగా మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రతిరోజూ వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ఎక్కువగా అవస్థలు ఎదుర్కొంటున్నట్లు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా మహిళలు, చిన్నపిల్లలకు పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందని తెలిపారు. బస్టాండ్ పరిసరాల్లో శుభ్రత కూడా సరైన స్థాయిలో లేకపోవడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా, బస్టాండ్‌కు పేరుపలక లేకపోవడం, అందులో ఉన్న రెండు షటర్లు గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా ఉండటంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆ షటర్లను వినియోగంలోకి తీసుకువచ్చి ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు. ప్రజా రవాణాకు ముఖ్య కేంద్రంగా ఉన్న బస్టాండ్‌లో కనీస వసతులు కల్పించడం అధికారుల బాధ్యత అని గుర్తుచేశారు. వెంటనే మరుగుదొడ్లు నిర్మించి, శుభ్రత చర్యలు చేపట్టి, అవసరమైన సౌకర్యాలు అందించాలని మండల ప్రజలు, సంబంధిత అధికారులను, నాయకులను కోరుతున్నారు.

# చారిత్రిక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ బ్రహ్మోత్సవాలు

### పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి27(లోకల్ గైడ్ న్యూస్):త్రేతా యుగంలో చైత్ర శుద్ధ నవమి గురువారం పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో శ్రీరాముడు జన్మించాడని పురాణాలు పేర్కొంటున్నాయి శ్రీరాముడు అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో జన్మించాడు ఇన్ని తిథులు ఉండగా రాముడు నవమి నాడే ఎందుకు జన్మించారు అని ఎవరికో సందేహం కలిగింది 9 సంఖ్య పరమాత్మను సూచిస్తుంది ఈ సంఖ్యను ఏ అంకెతో హెచ్చించిన మళ్లీ తొమ్మిదే వస్తుంది ఎన్ని రూపాలలో ఉన్న ఎన్ని అవతారాలు ఎత్తిన ఎన్ని పేర్లు పెట్టిన అసలు తత్వం ఒక్కటే అన్న రహస్యాన్ని ప్రపంచానికి వెల్లడించటానికి స్వామి ఆ రోజున జన్మించాడని చెబుతారు. అలాగే అప్పటి కాలానికి విరుద్ధంగా శ్రీరాముడు జీవితాంతం ఏకపత్ని వ్రతుడిగా చరిత్రలో నిలిచిపోయాడు సీతను కేవలం భార్య గానే కాకుండా కష్టసుఖాలలో పాలుపంచుకునే అర్ధాంగి గా గౌరవించాడు. ఆదర్శవంతమైన దాంపత్యానికి సీతారాములు మారుపేరుగా నిలిచారు. సీతారామ కళ్యాణం లోక జీవన హేతుకం ప్రతి ఏటా శ్రీరామనవమి రోజున భక్తి శ్రద్ధలతో రామ



కళ్యాణం నిర్వహిస్తారు తమ ఇంట్లో పెళ్లంత ఉత్సాహంగా దేవుడి పెళ్లిలో చిన్నా పెద్ద బాగమవుతారు నరుడిగా చరించి పితృభక్తి సోదర ప్రేమ ఏకపత్నివ్రతం కర్తవ్య నిష్ట లాంటి సద్గుణాలను ఆచరించి చూపిన ధర్మమూర్తి శ్రీరాముడు మానవజాతి నిలిచి ఉన్నంతవరకు ఆయన చరిత్ర అజరామరంగా మిగిలిపోతుంది అన్నారు. మానవాళికి స్ఫూర్తినిస్తూనే ఉంటుందని తెలిపారు. శుక్రవారం రోజు సీతా రామచంద్ర స్వామి వార్లకు మంగళ వాయిద్యాల మధ్య వేదమంత్రాలతో స్వామివార్లకు మంగళ స్నానాలు ఆచరింపజేసి కళ్యాణ వేదికపై కళ్యాణమూర్తులను ప్రతిష్టించి విశ్వక్సేన పూజ స్వస్తి వాచకం నిర్వర్తించి యాగశాలలో నవగ్రహ మహా సుదర్శన హోమం నిర్వర్తించి పూర్ణాహుతి నిర్వర్తించి కళ్యాణ క్రతువును ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలైన ఎస్ రవీంద్రనాథ్ అనురాధ దంపతులు ప్రముఖ న్యాయవాది కర్రె రవీంద్రనాథ్, శ్రీరాముల అనిల్ కుమార్ ఉభయ దాతలుగా వ్యవహరించారు.ఏ దేవుని అవతారం ఏ రోజున జరిగిందో ఆ రోజునే ఆ దేవుని కళ్యాణం ఆచరించాలి అన్నది శ్రీ పాంచరాత్ర ఆగమ వచనం ఆగమ వచనాన్ని అనుసరించి శ్రీరాముడు కళ్యాణం జరిపించడం జరిగింది. వివాహ వేడుకలో దర్శనమిచ్చే గుడజీరక దారుణం ( బెల్లం జిలకర పెట్టడం) మాంగల్య ధారణకు ముందు జరుగుతుంది దీనికి శుభముహూర్తం అని పేరు సీతారాముల కళ్యాణం లో ఈ సమయాన్ని అభిజిత లగ్న ముహూర్తం అని అంటారు ఈ లగ్న ముహూర్తం సర్వ శుభాలను కలిగిస్తుందని జ్యోతిష్య శాస్త్రం చెబుతున్నది సకల శుభకరులైన సీతారాములకు మంగళాష్టక పఠనాదుల తర్వాత సరిగ్గా 12 గంటల సమయానికి జీలకర్ర బెల్లాన్ని ధరింప చేయడం జరిగినది. పాదప్రక్షాళన మంగళసూత్ర ధారణ పుష్పార్చన మహిళలచే మంగళహారతులు వడపప్పు బెల్లం పానకం నివేదన సమర్పించడం జరిగినది.ఈ దృశ్యాన్ని తిలకించిన భక్తజనం పులకించిపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు.వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ వైదిక కార్యక్రమాలను కృష్ణ సాయి శర్మ, మణికంఠ శర్మ అవధాని, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ ఆలయ కార్య నిర్వహణ అధికారి డి.అనిల్ కుమార్ ఆలయ సిబ్బంది మధుకర్,రామకృష్ణ,రజిత,ఈ కార్యక్రమంలో పులి రజినీకాంత్,చొల్లేటి కృష్ణమాచారి,తదితరులు పాల్గొన్నారు. టీటీడీ వారి సౌజన్యంతో భజనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది తెలియజేశారు...

## భద్రాచలంలో భద్రగిరి మార్ట్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా ప్రారంభం ఐటీడీఏ పీవో బీ రాహుల్

ఆర్గానిక్ నిత్యవసరాలు సరసమైన ధరలకు అందుబాటులోకి

ప్రజలు అధిక సంఖ్యలో సందర్శించాలని ఐటిడిఏ పిలుపు




భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం పట్టణ ప్రజలతో పాటు ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలకు పౌష్టిక ఆహార పదార్థాలు, ఆర్గానిక్ నిత్యవసర సరుకులు సరసమైన ధరలకు అందించేందుకు భద్రాచలం పట్టణంలో ఏర్పాటు చేసిన "భద్రగిరి మార్ట్"ను శనివారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం యూనిట్ అధికారులతో కలిసి భద్రగిరి మార్ట్‌ను సందర్శించిన ఆయన, అక్కడ అందుబాటులో ఉన్న నిత్యవసరాలు మరియు ఆర్గానిక్ ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పూర్తిస్థాయి ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలు మరియు స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన నాణ్యమైన ఉత్పత్తులను ప్రజలకు సరసమైన ధరలకు అందించేందుకు ఈ మార్ట్‌ను ప్రారంభిస్తున్నామని తెలిపారు.గిరిజన గ్రామాల ప్రజలు మరియు పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భద్రగిరి మార్ట్‌ను అధిక సంఖ్యలో సందర్శించి, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు కొనుగోలు చేయడం ద్వారా గిరిజన మహిళలకు ఆర్థికంగా చేయూత అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ మధుకర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏపీఓ పవర్ వేణు, ఏవో సున్నం రాంబాబు, డీఈ హరీష్, మేనేజర్ ఆదినారాయణ, జీసీసీ మేనేజర్ జయరాజ్, మ్యూజియం ఇన్‌చార్జి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## త్రిపుర గవర్నర్ ను కలిసిన నాగురావు నామాజీ



నారాయణపేట మార్చి 27: త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డినీ శుక్రవారం రాష్ట్ర రాజధాని అగర్తలలో మర్యాదపూర్వకంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధి తదితర అంశాలపై చేర్చారు.

## పెళ్లి హామీతో మోసం గర్భం దాల్చిన యువతి, వివాహితుడిపై కేసు

మిడ్జిల్ మార్చి 27(లోకల్ గైడ్ ): మిడ్జిల్ మండల్ గ్రామంలో పెళ్లి చేస్తానని నమ్మించి మోసం చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన ఓ వివాహితుడు, ఇప్పటికే కుటుంబం ఉన్నప్పటికీ, అదే గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమిస్తున్నానని చెప్పి పెళ్లి చేస్తానని హామీ ఇచ్చి చాలా కాలంగా ఆమెను మోసం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ పరిణామంలో యువతి గర్భం దాల్చగా, ప్రస్తుతం ఆ వ్యక్తి తనతో ఎలాంటి సంబంధం లేదని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు బాధితురాలు పేర్కొంది. దీంతో ఆగ్రహానికి గురైన యువతి కుటుంబ సభ్యులు నిందితుడి ఇంటి ముందు ధర్నా నిర్వహించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.తదుపరి బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా, వారు ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు.ఈ విషయంపై ఎస్సై శివనాగేశ్వర్ నాయుడు మాట్లాడుతూ, బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి, నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

## జల వనరుల అభివృద్ధి, నీటి సంరక్షణపై సమీక్ష

వి.ఎల్. కాంతా రావు, ఐఏఎస్....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి27(లోకల్ గైడ్ న్యూస్):భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతా రావు, ఐఏఎస్ ని హనుమకొండలో హరిత కాకతీయ హోటల్‌లో శుక్రవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా వారు జల వనరుల అభివృద్ధి, నీటి సంరక్షణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అపహరించి నగలు రికవరీ. పట్టణ సీఐ సంతోష్ కుమార్.

లోకల్ గైడ్/తాండూర్: ఈనెల 23న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అపహరించిన నగలు రికవర్ చేసినట్లు పట్టణ సీఐ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాండూర్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన గౌతపూర్ వెంకటమ్మ, ఈ నెల 23న ఆరోగ్యం బాగాలేక చికిత్స కోసం తాండూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యారు. అదే రోజు హాస్పత్రిలో రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని మహిళ,వెంకటమ్మ మెడలో ఉన్న సన్న గుండ్లు మరియు నల్లాలతో కూడుకున్న 7గ్రాముల పత్తులు (10) దొంగలించినట్లు పిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా, ఒక గుర్తు తెలియని మహిళను సీసీ కెమెరా ద్వారా గుర్తించడం జరిగింది.నిన్న(శుక్రవారం) తాండూర్ పట్టణంలోని వాల్మీకి నగర్ కు చెందిన మహిళా... కుర్వ పద్మ నివాసానికి వెళ్లి విచారణ చేయగా,నగలు దొంగలించినట్లు ఒప్పుకున్నారు. వెంటనే ఆమె దగ్గర నుండి పై వస్తువులను రికవర్ చేసినట్లు వెల్లడించారు.

## భక్తి పరవశంలో శ్రీరామనవమి వేడుకలు శ్రీరామాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కలెక్టర్, చాహత్ బాజ్ పాయ్ దంపతులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి27(లోకల్ గైడ్ న్యూస్):శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండలో భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఎన్పిడీసీఎల్ సిఎండీ వరుణ్ రెడ్డి తో కలిసి రెవెన్యూ కాలనీలోని శ్రీరామాలయాన్ని సందర్శించారు.ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ నిర్వహించిన ఈ పూజల్లో పాల్గొన్న కలెక్టర్ దంపతులు, ప్రజల సంక్షేమం, శాంతి, సౌభ్రాతృత్వం కోసం దేవుడిని ప్రార్థించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీరామనవమి పండుగ మనకు ధర్మం, న్యాయం, సత్యనిష్ఠ వంటి విలువలను గుర్తుచేస్తుందని అన్నారు. భగవాన్ శ్రీరాముని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. సమాజంలో పరస్పర గౌరవం, ఐక్యత, సౌహార్దత పెంపొందించుకోవాలని కోరారు.పండుగ సందర్భంగా ఆలయానికి భారీగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్వచ్ఛత, భద్రత, తాగునీటి వంటి సౌకర్యాలను సమకూర్చినట్లు వివరించారు.భక్తులు భక్తి భావంతో, క్రమశిక్షణతో పూజల్లో పాల్గొని పండుగను ఆధ్యాత్మికంగా జరుపుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా సీతారాముల వారి కళ్యాణోత్సవం..



దేవరకద్ర దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం స్థానిక ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం వద్ద అంగరంగ వైభవంగా సీతారాముల వారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఆలయంలో స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు. సీతా రాములవారి విగ్రహాలను పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేసి ఆలయం నుంచి ఊరేగింపుగా పందిరి మంటపానికి తీసుకొని వచ్చారు. అక్కడ విగ్రహాలను కూర్చోబెట్టి అర్చకులు సంజీవాచారి, ప్రాణేశాచారి,వేద



మంత్రాలతో స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. అలాగే స్వామివారి కళ్యాణం తర్వాత మహిళా భక్తులు ఒడి నింపి కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి భక్తుల సందడితో ఆ ప్రాంతమంతా కూడా కిక్కిరిసిపోయినది. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సీతారాముల వారి కళ్యాణోత్సవము ఉత్సవ కమిటీ సభ్యులు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ రాముల వారి కళ్యాణం లో నరేష్ దంపతులు మహేష్ దంపతులు అశోక్ దంపతులు సాయిబాబా దంపతులు ఆనంద్ దంపతులు పూజలు చేయించారు. ఈ రాములవారి కల్యాణంలో కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాస చారి, మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఉమా రాజు,చంద్రయ్య, సుధాకర్ రెడ్డి, సుదర్శన్, తిప్పారెడ్డి, భాస్కర్, ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, కిషోర్, విశ్వనాథం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాలలో రాములవారి కల్యాణం..



దేవరకద్ర దేవరకద్ర మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శుక్రవారం ఆంజనేయస్వామి ఆలయాల వద్ద వైభవంగా సీతా రాముల వారి కళ్యాణోత్సవం భక్తులు జరుపుకున్నారు. అడవి అజిలాపురం, కోయిల్ సాగర్, పెద్ద రాజమూరు, నాగారం, బస్వాపురం, నార్లోనికుంట్ల, గూర కొండ, గుడిబండ, మీనిగొనిపల్లి,



చౌదర్పల్లి, హజాలాపురం, బసవయ్యపల్లి, లక్ష్మీ పల్లి, డోకూరు, జీనుగురాల, గోపనపల్లి, కౌకుంట్ల ఈసరంపల్లి, రాజోలి, పేరూరు, రేకులంపల్లి వెంకటగిరి,వెంకంపల్లి, పుట్టపల్లి, గద్దె గూడెం, వెంకటాయపల్లి, గోపులాపురం, బలుసుపల్లి, గ్రామ గ్రామాలలో కన్నుల పండుగగా సీతా రాముల వారి కళ్యాణ స్వామి ఎంతో ఘనంగా జరుపుకున్నారు. అర్చకులు సీతా రాముల వారి విగ్రహాలకు కళ్యాణం నిర్వహించారు. భక్తుల సందడితో ఆలయాలు కిటకిటలాడాయి. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో విజయకుమార్, రాములు యాదవ్, రాజు గౌడ్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# బియ్యపు గింజలపై శ్రీరామ నామం



(జోగులాంబ గద్వాల శ్రీరామనవమి సందర్భంగా బియ్యపు గింజలపై శ్రీరామ నామాన్ని లిఖించి శ్రీరాముల వారి కల్యాణోత్సవంలో స్వామివారి పాదాల చేంత ఉంచడం స్వామివారి కళ్యాణం జరిగే అక్షింతలలో ఆ బియ్యాన్ని సమర్పించడం ప్రతి సంవత్సరం అనవైతిగా వస్తున్నది. ఈ నేపథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లా ఐజ కేంద్రానికి చెందిన చక్రవర్తి ఆచార్యులు గత 16 సంవత్సరాలుగా బియ్యపు గింజలపై శ్రీరామ నామాన్ని రాస్తూ రామభక్తిని చాటుకున్నారు. నిరంతరం భగన్నా నమస్కారం అందరి పట్ల సమభావం భగవంతుని పట్ల అంతమైన ప్రేమ గౌరవం అలాగే కుటుంబం సంబంధాలు ప్రతి మనిషి సమాజంలో ఎలా ఉండాలి నిరంతరం అందరితో ఈ విషయాలన్నీ పంచుకుంటూ ప్రతి ఒక్కరిని భక్తి మార్గంలో నడిపిస్తూ జీవిత గమనంలో భక్తే ప్రధానమని తన వాగ్దాటి విచారణతో స్వామివారి సేవలో తరిస్తూ నిరంతరం భగన్నామస్కరణతో 35 గింజలపై శ్రీరామ నామాన్ని నిరంతరంగా రాస్తూ అందరి చేత ప్రశంసింపబడుతున్నారు. ఐజ మండల పరిధిలోని తుపత్రాల గ్రామంలో రాములవారి ఆలయంలో జరిగే కళ్యాణం ఉత్సవాలలో ఈ కార్యక్రమాన్ని గత 16 సంవత్సరాలుగా భక్తి పూర్వకంగా నిర్వహిస్తూ గ్రామంలో అందరినీ భక్తి మార్గంలో పయనించేటట్లు చేస్తూ తన జీవితం కొనసాగిస్తున్నారు. ప్రతి మనిషి చివరి మార్గంలో భక్తి ప్రధానమైందని నేటి యువత చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని భారతీయ సాంస్కృతి సంప్రదాయంలో కుటుంబం వ్యవస్థ చాలా బలోపేతమైందని తల్లిదండ్రులని గౌరవించి వారు చెప్పిన మార్గంలో నడుచుకుని అత్యున్నత స్థాయికి ఎదగడానికి తోడ్పాటు అవుతుందని చక్రవర్తి ఆచార్యులు అన్నారు. శ్రీరామచంద్రమూర్తి తల్లి తండ్రి గురువులకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో గుర్తు చేశారు. నేటి ప్రజలకు అందరికీ శ్రీరామచంద్రమూర్తి ఎంతో ఆదర్శమని చెప్పారు. అలాగే మనకు పాఠశాలలో చదువులు చెప్పే గురువులను గౌరవించి తగిన ప్రాధాన్యం ఇవ్వడం వల్ల నేటి యువత మంచి మార్గంలో పయనించే అవకాశం ఉందన్నారు

# దేవరకద్ర నియోజకవర్గంలో బస్ డిపో ఏర్పాటు చేయండి..

మంత్రిని కోరిన ఎమ్మెల్యే..



దేవరకద్ర : దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, మరియు ఆర్టీసీ ఎండి నాగిరెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి గురువారం హైదరాబాదులో జరిగిన ఆర్టీసీ రివ్యూ మీటింగ్ లో ఎమ్మెల్యే పాల్గొని వారికి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ దేవరకద్ర మున్సిపల్ కేంద్రంలో బస్టాండ్లోకి ఆర్టీసీ బస్సులు రావడంలేదని దాని వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు అవుతున్నారని అందుకు బస్టాండ్ లోకి ఖచ్చితంగా బస్సులు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని అలాగే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయాలని దానితోపాటు కొత్తకోట బస్టాండ్ లో టాయిలెట్ నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే వారిని కోరారు. ఈ సందర్భంగా వారు స్పందించి దేవరకద్ర బస్టాండ్ లోకి బస్సులు వచ్చే విధంగా చర్యలు వెంటనే తీసుకుంటామని అలాగే నియోజకవర్గ కేంద్రంలో కూడా బస్ డిపో ఏర్పాటు కూడా చేస్తామని సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు శుక్రవారం ఒక ప్రకటనలో సంతోషం తెలిపారు.

# సి సి రోడ్డు పనులకు భూమి పూజ..

దేవరకద్ర్: దేవరకద్ర నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల పరిధిలోని ఇస్రం పల్లి గ్రామంలో



శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కృష్ణయ్య, ఉప సర్పంచ్ సలాం, సీసీ రోడ్డు పనుల కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల నరసింహులు, బోయ దాసు, గొల్ల రాములు, గొల్ల దాసు, మాసన్న, ఘట్టన్న, జములన్న, శాంతన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు..

మండల పరిధిలోని చిన్న రాజమూరు గ్రామంలో శుక్రవారం స్థానిక ఆంజనేయ స్వామి ఆలయ



ప్రాంగణంలో జరిగిన సీతారాముల వారి కళ్యాణము వైభవంగా జరిగింది. రాముల వారి కళ్యాణం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జి మధు సుధన్ రెడ్డి, ఆయన సతీమణి కవిత, సీతారాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. తదుపరి ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, ఆయన సతీమణి కవిత, పాల్గొని సీత రాములవారికి పూజలు చేశారు. అర్చకులు హనుమేశాచారి ఎమ్మెల్యే దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. సీతారాములవారి కల్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉన్నదని ఆయన అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం తాము అన్ని విధాల కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్యామ్ సుందర్ చారి మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి,వెంకటేష్,భరత్, కోన రాజశేఖర్, గోపాల్, ప్రేమ్ కుమార్, అర్చకులు రామాచారి, భీమా చారి, రాఘవేంద్ర చారి, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులను సన్మానించిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు..



దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా సీత రాములవారికి మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, పూజలు చేశారు. తదుపరి ఆర్యవైశ్య సంఘం సభ్యులు మహిళలు వారిని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# మక్తల్ వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలోమజ్జిగ పంపిణీ



మక్తల్ నియోజకవర్గ:నారాయణ పేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ లో శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర శ్రీరామనవమి ని పురస్కరించుకొని రాంలీలా మైదానంలో ఏర్పాటు చేసిన శ్రీరామనవమి వేడుకలలో సీత రాముల కళ్యాణం అనంతరం వచ్చిన భక్తులకు మధ్యాహ్నం వాసవి క్లబ్,వనిత క్లబ్ ఆధ్వర్యంలో పెరుగు దాతలు శ్రీమతి & శ్రీ మనసాని దేవి పద్మావతి సురేష్,శ్రీమతి & శ్రీ కల్వ శ్రీలత శ్రీనివాస్ అలాగే గ్లాసుల దాత శ్రీమతి & శ్రీ చిగుళ్లపల్లి రత్నమాల అశోక్ కుమార్ సహకారం తో మజ్జిగ



పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. సుమారు 800 వందల మంది భక్తులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ మాట్లాడుతూ... శ్రీరామనవమి సందర్భంగా వచ్చిన భక్తులకు ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని దాతల సహకారంతో ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ అవకాశాన్ని కల్పించిన ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్త ప్రానేష్ కుమార్ అయ్య కి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చిన భక్తులు ఎండాకాలంలో ఇలాంటి మజ్జిగ సదుపాయాన్ని కల్పించిన వాసవి క్లబ్, వనిత క్లబ్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ డిప్యూటీ గవర్నర్లు కట్ట సురేష్, కల్వ శ్రీనివాస్, బిలకంటి నరసయ్య, వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ, కోశాధికారి తాళంపల్లి పవన్, వనిత క్లబ్ అధ్యక్షురాలు కల్వల ప్రసన్న, కోశాధికారి తాలంపల్లి కావ్య, తాళంపల్లి మారుతి, తాళంపల్లి వాణి, ఆగ్లర్ రేఖ, పాలుట్ల సుష్మ,కొండ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగా వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం.

భక్తిశ్రద్ధలతో రాములోరి కళ్యాణాన్ని వీక్షించిన భక్తులు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు. జిల్లేడు చౌదరిగూడెం,



( లోకల్ గైడ్ ): శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఎలుకగూడెం గ్రామంలో ఎంతో ఘనంగా జరిగింది. ఉదయం నుంచే గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం వైభవో పేతంగా జరిగింది. సీతారాముల కళ్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు కుటుంబ సమేతంగా తరలి వచ్చారు. దీంతో గ్రామంలో ఏ వీధిలో చూసినా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎలుక గూడెం గ్రామ సర్పంచ్ చాకలి బందయ్య ఆధ్వర్యంలో వేద పండితులు చంద్రశేఖర్ నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు చంద్రశేఖర్ సీతారాముల జీవిత విశేషాలు, వారి గొప్పతనం, ధర్మబోధలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ ప్రసంగాన్ని భక్తులు ఆసక్తితో విన్నారు. అన్ని వర్గాల ప్రజలు పార్టీలకు అతీతంగా ఒక్కటై ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామంలో ఐక్యత, భక్తి భావం ప్రతిఫలిస్తూ మహోత్సవం విజయవంతంగా ముగిసింది.

# జిఎంఆర్ బృందావన్ అపార్ట్మెంట్స్ లో ఘనంగా కల్యాణ వేడుకలు అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దయాకర్ రెడ్డి....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి27(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ వడ్డేపల్లిలోని జిఎంఆర్ బృందావన్ అపార్ట్మెంట్స్ లో సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ధర్మం, నీతి, నిజాయితీకి నిదర్శనం శ్రీరాముని జీవిత చరిత్ర అని కొనియాడారు. అపార్ట్మెంట్స్ లో ప్రతి పండుగను అపార్ట్మెంట్ సభ్యులతో కలిసి ఐక్యమత్యంగా ఘనంగా నిర్వహించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి నవీన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ మమత, యాకూబ్ రెడ్డి తో పాటు బృందావన్ అపార్ట్మెంట్స్ కుటుంబ సభ్యులు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాటేడు గ్రామంలో రామనవమి వేడుకలు పారువేట శోభాయాత్రలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి



తొర్రూర్ (లోకల్ గైడ్ )తొర్రూర్ మండలం మాటేడు గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా నిర్వహించిన శ్రీ రాధా వేణుగోపాల స్వామివారి పారువేట శోభాయాత్రలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి శోభాయాత్రలో పాల్గొని భక్తులతో మమేకమయ్యారు.భక్తి, శ్రద్ధల మధ్య నిర్వహించిన ఈ ఉత్సవాల్లో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో సంప్రదాయబద్ధంగా జరిగే ఈ పారువేట ఉత్సవం ఎంతో విశిష్టత కలిగి ఉందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఝాన్సీ రెడ్డి తెలిపారు.ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు భక్తులు వారికి స్వాగతం పలికారు.

# ఒక్క రోజే రూ.7వేల కోట్లు... ఇరాన్‌తో యుద్ధానికి అమెరికా లెక్క ఇది..!






అమెరికా-ఇరాన్ మధ్య సుదీర్ఘకాలంగా ఉన్న శత్రుత్వం గతవారం నుంచి మరింత ముదిరింది. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై అగ్రరాజ్యం విరుచుకుపడటంతో పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు చెలరేగాయి. ఈ ఉద్రిక్తతలు నానాటికీ మరింత తీవ్రంగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం నాలుగైదు వారాలు కొనసాగొచ్చు అని స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పిన సంగతి తెలిసిందే. అంటే సుదీర్ఘ కాల ఘర్షణలకు వాషింగ్టన్ సిద్ధమవుతోందా? అలాగైతే ఈ యుద్ధం వల్ల అమెరికాపై పడే భారమెంత?

ఒక్క రోజే రూ.7వేల కోట్ల వ్యయం..

'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ ' పేరుతో ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేపట్టాయి. ఇప్పటివరకు వందల సంఖ్యలో లక్ష్యాలపై దాడులు చేశామని, టెహ్రాన్‌కు చెందిన 11 నౌకలను ధ్వంసం చేశామని యూఎస్ (ఖూూూ) మిలిటరీ వెల్లడించింది. గగనతల, భూతల, సముద్ర దాడుల కోసం దాదాపు 20కి పైగా ఆయుధ వ్యవస్థలను అమెరికా వినియోగిస్తోంది. అయితే, ప్రస్తుతం దాడులు కొనసాగుతున్నందున.. ఈ ఘర్షణలకు అమెరికా వెచ్చించే ఖర్చెంతో ఇప్పుడే అంచనాకు రావడం కష్టమే. కానీ, 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' మొదలైన తర్వాత తొలి 24 గంటల్లో అగ్రరాజ్యం దాదాపు 779 మిలియన్ డాలర్లను (భారత కరెన్సీలో దాదాపు రూ.7వేల కోట్లు) ఖర్చు చేసినట్లు అంచనాలు వెలువడుతున్నాయి.

ఇదికాకుండా.. దాడులకు ముందే పలు యుద్ధ విమానాలు, నౌకలు, సైనిక బలగాలను అమెరికా పశ్చిమాసియాలో మోహరించింది. ఇందుకోసం అదనంగా మరో 630 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.5,700 కోట్లకు పైమాటే) వెచ్చించి ఉండొచ్చని రక్షణరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. సెంటర్ ఫర్ న్యూ అమెరికన్ సెక్యూరిటీ గణాంకాల ప్రకారం.. యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ వంటి యుద్ధ విమాన వాహకనౌకను నిర్వహించాలంటే రోజుకు 6.5 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.59 కోట్లు) చొప్పున ఖర్చవుతుందట.

ఆయుధాలనూ కోల్పోతూ..

ఇవిగాక, యుద్ధంలో ధ్వంసమైన ఆయుధ పరికరాల నష్టం అదనపు భారమే. ఈ ఘర్షణల సమయంలో కువైట్‌లో అమెరికాకు చెందిన మూడు యుద్ధ విమానాలు కూలిపోయాయి. ఫ్రెండ్లీ ఫైర్ (పొరపాటుగా జరిపిన కాల్పుల్లో)లో భాగంగానే అవి కూలినట్లు అగ్రరాజ్యం చెబుతున్నా.. ఆర్థిక సిద్ధాంతం, సాంకేతికతపరంగా ఇది ఆందోళనకర అంశమే.

"ఖర్చు పరంగా చూస్తే అమెరికాకు పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే అగ్రరాజ్య రక్షణ బడ్జెట్ ప్రస్తుతం ట్రిలియన్ డాలర్ల పైనే ఉంది. ఇప్పుడు దానిని 1.5 ట్రిలియన్ డాలర్ల వరకూ పెంచే అవకాశం ఉంది. కానీ, సమస్య ఏంటంటే ఘర్షణల్లో అమెరికా ఆయుధాలను కోల్పోవడమే. ఉద్రిక్తతలు నిరవధికంగా కొనసాగితే క్షిపణులను అడ్డుకునే వ్యవస్థలు పనిచేయడం కష్టం. ప్రస్తుతం అమెరికా-ఇజ్రాయెల్ దళాల వద్ద ఈ వ్యవస్థలు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి. అగ్రరాజ్యం కొన్నింటిని ఉక్రెయిన్‌కు పంపించింది. మరికొన్ని ఆసియా, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మోహరించాయి. అందువల్ల ఆయుధ వ్యవస్థలను నష్టపోవడం ఆందోళనకరమే" అని అమెరికా మేధో సంస్థ స్టిమ్సన్ సెంటర్‌లో పనిచేసే సీనియర్ నిపుణులు క్రిస్టోఫర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఆర్థికభారం భారీగానే..

కాగా.. 2023 అక్టోబరు 7న జరిగిన హమాస్ దాడి తర్వాత నుంచి ఇజ్రాయెల్‌కు అమెరికా 21.7 బిలియన్ డాలర్ల విలువైన సైనిక సాయాన్ని అందించినట్లు బ్రౌన్ యూనివర్సిటీ అధ్యయనం వెల్లడించింది. ఇది కాకుండా.. యెమెన్, ఇరాన్, పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా సాగిస్తోన్న ఆపరేషన్ల కోసం మరో 9.65 బిలియన్ డాలర్ల నుంచి 12.07 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోంది. ఇవన్నీ కలిపి చూస్తే.. రెండేళ్లకు పైగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అమెరికాకు ఇప్పటివరకు అయిన ఖర్చు 31.35 బిలియన్ డాలర్ల నుంచి 33.77 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.3.1 లక్షల కోట్ల)కు పైమాటే. ఇప్పుడు ఇరాన్ ఘర్షణలు మరింతకాలం కొనసాగితే.. ఈ ఆర్థిక భారం మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# ఏఐ వినియోగంలో భారత్ జోరు




దేశీయంగా కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం గణనీయంగా పెరుగుతోంది. ఎంటర్‌ప్రైజ్ విభాగంలో ఏఐ/ఎంఎల్ (మెషిన్ లెర్నింగ్) కార్యకలాపాలకు సంబంధించి అమెరికా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉంది. క్లౌడ్ సెక్యూరిటీ సేవల దిగ్గజం జీస్కేలర్ నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. భారత్‌లో ఏఐ వినియోగం వేగంగా పెరుగుతున్నప్పటికీ భద్రతాపరమైన సవాళ్లు గణనీయంగా ఉంటున్నాయని రిపోర్ట్ పేర్కొంది. ఏజెంటిక్ ఏఐని ఆయుధంగా ఉపయోగించకోవడం, నవకల్పనలు--భద్రత చర్యల మధ్య అంతరం భారీగా ఉండటం మొదలైనవి ఇందులో ఉన్నాయని వివరించింది. 2025 జనవరి--డిసెంబర్ మధ్య జీస్కేలర్ జీరో ట్రస్ట్ ఎక్ట్?స్చంజ్ ప్లాట్‌ఫాంపై నమోదైన లక్ష కోట్ల ఏఐ, మెషిన్ లెరి?నంగ్ లావాదేవీల విశ్లేషణ ఆధారంగా జీస్కేలర్ ఈ రిపోర్టును రూపొందించింది. ఫిబ్రవరి 16--20 మధ్య భారత్‌లో ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026 జరగనున్న నేపథ్యంలో ఈ నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది. ఎని?వడియా సీఈవో జెన్సన్ హువాంగ్, ఓపెన్‌ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్, గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, ఆంథ్రోపిక్ సీఈవో డేరియో, క్వాల్‌కామ్ సీఈవో క్రిస్టియానో ఎమోన్ తదితర దిగ్గజాలు ఈ సదస్సులో పాల్గొనున్నారు.

## నివేదిక ప్రకారం..

దేశీ కంపెనీలు 2025 జూన్--డిసెంబర్ మధ్య కాలంలో ఏకంగా 8,230 కోట్ల ఏఐ/ఎంఎల్ లావాదేవీలు నిర్వహించాయి. ఆసియా--పసిఫిక్ (ఏపీఏసీ) ప్రాంతంలో నమోదైన మొత్తం ఏఐ లావాదేవీల్లో ఇది 46.2 శాతం కావడం గమనార్హం. దీనితో ప్రాంతీయంగా భారత్ అగ్రస్థానంలో నిలిచింది. డిజిటల్ పరివర్తనకు ప్రభుత్వం దన్నుగా నిలవడంతో పాటు ఏఐ మౌలిక సదుపాయాలు--నైపుణ్యాల అభివృద్ధిపై ప్రభుత్వ--ప్రైవేట్ పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఏఐ సామర్థ్యాలున్న సిబ్బంది పెరుగుతుండటం, ఏఐ సేవలను వేగంగా, భారీ స్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు వీలు కలి?పంచే క్లౌడ్--ఫస్ట్ విధానాలనేవి గతంతో పోలిస్తే భారత్ చాలా వేగంగా వృద్ధి చెందేందుకు తోడ్పడ్డాయి. దేశీయంగా ఏఐ కార్యకలాపాలకు దన్నుగా నిలుస్తున్న రంగాల్లో టెక్నాలజీ--కమ్యూనికేషన్ (3,130 కోట్ల లావాదేవీలు), తయారీ (1,570 కోట్లు), సర?వసులు (1,260 కోట్లు), ఫైనాన్స్--ఇన్సూరెన్స్ (1,220 కోట్ల లావాదేవీలు) ఉన్నాయి. కంపెనీల పర్యవేక్షణ సామర్థ్యాలకు మించిన వేగంతో ఎంటర్‌ప్రైజ్ ఏఐ వినియోగం పెరుగుతోంది. కానీ చాలా సంస్థల్లో కీలకమైన డేటా ఏ దశలో బహిర్గతమయ్యే అవకాశం ఉందో కనిపెట్టలేని భద్రతపరమైన లోపాలు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం నెలకొంది. ఏఐని దేనికోసం వినియోగిస్తున్నారు, ఏ డేటాను షేర్ చేస్తున్నారనే దానిపై ఓ కన్నేసి ఉంచుతూ, లీకేజీలను కట్టడి చేసేందుకు ఎప్పటికప్పుడు తగు చర్యలను అమలు చేస్తూ ఉండాలి. మార్కెట్ డిమాండ్‌కి తగ్గట్లుగా సురక్షితమైన ఏఐ వైపు మళ్లాలంటే డేటా భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వడం చాలా అవసరం. ప్రతికూల పరిస్థితులను సృష్టించి ఎంటర్‌ప్రైజ్ ఏఐ సిస్టంలను పరీక్షించినప్పుడు కేవలం నిమిషాల వ్యవధిలోనే వాటి బలహీనతలు బయట పడిపోతుండటమనేది సెక్యూరిటీపరంగా నెల కొన్న రిస్కులను సూచిస్తోంది. స్వతంత్రంగా ప్రణాళికలు వేసుకుని, చర్యలు కూడా తీసుకోగలిగే సామర్థ్యాలున్న ఏజెంటిక్ ఏఐ వినియోగం పెరుగుతోంది. ఈ టెక్నాలజీని ఇప్పటికే ఆయుధంగా మార్చుకుంటున్నారు. సైబర్‌క్రిమినల్స్, నిఘా గ్రూప్‌లు ఏఐని ఉపయోగించుకుని దాడులకు పాల్పడుతున్నాయనడానికి స్పష్టమైన ఆధారాలు తెరపైకి వస్తున్నాయి. ఏఐ ఏజెంట్లు నిఘా, చొరబాటు, విస్తృత దాడుల బాధ్యతలు తీసుకుంటున్నాయి. స్వతంత్రంగా, మెషిన్ వేగంతో, భారీ స్థాయిలో సైబర్ దాడులకు దిగుతున్నాయి. ఏఐ కేవలం ఉత్పాదకతను పెంచుకునేందుకు ఉపయోగపడే సాధనంగానే ఉండటం లేదు, నేరగాళ్లకు ఆయుధంగా కూడా మారుతోంది. డేటా చౌర్యం తీవ్ర ఆందోళనకర అంశంగా మారుతోంది. 2025లో అంతర్జాతీయంగా ఏఐ అప్లికేషన్స్‌లోకి 18,000 టెరాబైట్స్ డేటా వచ్చి చేరింది. ఇది దాదాపు 360 కోట్ల డిజిటల్ ఫొటోలకు సమానం. ఏజెంటిక్ ఏఐ చొరబడిందంటే, సంప్రదాయ రక్షణ పద్ధతులు అడ్డుకోలేవు. నిమిషాల వ్యవధిలో భారీ స్థాయిలో డేటా చౌర్యం జరిగిపోతుంది. ఈ రిస్కులను ఎదుర్కొనాలంటే ఏఐని కట్టడి చేసేందుకు కంపెనీలు ఏఐనే ఆయుధంగా మార్చుకోవాలి. దాడులకు ఉపయోగపడే ఆస్కారమున్న అన్ని మార్గాలను మూసివేసేందుకు ప్రతి దశలోనూ భద్రతకు ప్రాధాన్యతనిచ్చే ఇంటెలిజెంట్ జీరో ట్రస్ట్ వ్యవస్థను వినియోగించుకోవాలి.

# సేంద్రియ ఆహారంతో.. ఆరోగ్యంపై సానుకూల ప్రభావం




ప్రపంచవ్యాప్తంగా వంద దేశాల్లో విస్తరించిన సేంద్రియ వ్యవసాయ సంస్థలతో కూడిన నెట్‌వర్క్ ఐఫోమ్-- ఆర్గానిక్స్ ఇంటర్నేషనల్. జర్మనీలోని బాన్ కేంద్రంగా 1972 నుంచి పనిచేస్తోంది. 700 పైచిలుకు అనుబంధ సంస్థలకు సేంద్రియ సంబంధిత అంశాలపై చోదక శక్తిగా ఉంది. సేంద్రియ వ్యవసాయం, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆర్గానిక్స్ ఇంటర్నేషనల్ నిపుణులు ఏమంటున్నారంటే..?

## సేంద్రియ వ్యవసాయం ప్రయోజనాలేంటి?

నేల సారాన్ని పెంపొందించడం, పరిశుభ్రమైన నీటిని అందుబాటులోకి తేవటం, జీవవైవిధ్యం కోసం పెట్టుబడి పెట్టడం, మట్టిలో సేంద్రియ పదార్థాన్ని స్థిరీకరించడం ద్వారా వాతావరణ మార్పును తగ్గించడం.

నెదర్లాండ్స్‌లో డెలాయిట్ నిర్వహించిన ఇటీవలి అధ్యయనం ప్రకారం.. రైతులందరినీ 100% సేంద్రియ సాగుకు మళ్లిస్తే పన్ను చెల్లింపుదారులు సంవత్సరానికి 1000 కోట్ల యూరోలు ఆదా చేయవచ్చని లెక్కగట్టింది. మరొక అధ్యయనం ప్రకారం.. వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లిస్తే సరఫరా గొలుసులను ప్రమాదం నుంచి రక్షించవచ్చు. ఆహార భద్రతకు దోహదపడుతుంది.

## సేంద్రియం ప్రపంచాన్ని పోషించలేదనే విషయం నిజమేనా?

రసాయనిక వ్యవసాయంలో ఉత్పాదకత స్తబ్దుగా ఉండటంతో పాటు చాలా సవాళ్లు ఉన్నాయి. పంటల మార్పిడి పాటిస్తూ సేంద్రియ సాగు చేస్తే సాధారణ సాగుకు దీటుగా దిగుబడి వస్తుందని కెన్యాలోని చుకా, కందరాలలో జరిగిన దీర్ఘకాలిక అధ్యయనాలు నిరూపించాయి. బొలీవియాలోని అగ్రోఫారెస్ట్రీ కోకో పొలాల్లోనూ ఇది రుజువైంది.

## సేంద్రియ ఆహారం పర్యావరణానికి మేలేనా?

సేంద్రియ సాగు పద్ధతుల వల్ల కలిగే పర్యావరణ ప్రయోజనాలు శాస్త్రీయ గణాంకాల ద్వారా ధృవీకరించబడ్డాయి. మల్చింగ్ వంటి సేంద్రియ పద్ధతులు భూమిని క్షీణింపజేయకుండా కాపాడుతాయి. మంచి దిగుబడిని ఇస్తాయని తేలింది. ఇంధన వినియోగం తగ్గి, నేల సారం పెరిగి పర్యావరణంపై సానుకూల ప్రభావం ఉంటుందని గణాంకాలు నిర్ధారిస్తున్నాయి.

## సేంద్రియ ఆహారం ఖరీదైనది. అందుబాటులో లేదన్నది నిజమేనా?

అమెరికా వాసుల (జనవరి 2025) అభిప్రాయం ప్రకారం సేంద్రియ ఉత్పత్తులు సాధారణ ఉత్పత్తుల కంటే సగటున 52% ఖరీదైనవి. ఒక ప్రాంతంలో రైతులందరినీ స్థానిక పంటలను, సీజన్‌కు అనువైన పంటలను సేంద్రియంగా పండించటాన్ని ప్రోత్సహిస్తే ప్రజలకు సేంద్రియ ఆహారం అందుబాటులోకి వస్తుంది. సరసమైన ధరకే అందించవచ్చు. స్థానికంగా పండించిన పంటలను స్థానికంగానే ప్రాసెసింగ్ చేసి అమ్మితే.. గ్రామీణ మార్కెట్లలో సేంద్రియ ఆహారం మరింత అందుబాటులోకి వస్తుంది. ఈ దిశగా ప్రయత్నం జరగాలి.

## సేంద్రీయ ఉత్పత్తుల ప్రభావం ఆరోగ్యంపై ఎలా ఉంటుంది?

ఆరోగ్యంపై సానుకూల ప్రభావం ఉంటుందనటానికి బలమైన ఆధారాలున్నాయి. సేంద్రియ ఆహార ఆరోగ్య ప్రయోజనాలను వినియోగదారులు, శాస్త్రవేత్తలు ఇద్దరూ గుర్తించారు. యూరోపియన్ ఫుడ్ సేఫ్టీ ఏజెన్సీ అధ్యయనం ప్రకారం.. సాధారణ ఆపిల్ పండ్ల కంటే సేంద్రియ ఆపిల్‌లు 19% అదనంగా ఆరోగ్యకరమైనవని తేలింది. నేషనల్ పెస్టిసైడ్ అబ్జర్వర్ సమాచారం ప్రకారం సేంద్రియ ఆహారానికి మారటం వల్ల మూత్రంలో గడ్డి మందు గ్లైఫొసేట్ అవశేషాలు గణనీయంగా తగ్గుతాయి.

# బిలియన్ డాలర్ల... భావోద్వేగాల బిజినెస్

పెట్ ఫ్రెండ్‌షిప్

ఒంటరి తనానికి డిజిటల్ స్నేహం

ఏఐ జంతువుల పెంపకంపై పెరుగుతున్న క్రేజ్

కేర్, కనెక్షన్, కంపానియన్‌షిప్ అన్నీ ఒకే యాప్‌లో

లాభాలు అందిస్తున్న ఎమోషనల్ ఎకానమీ

టెక్ స్టార్టప్‌లకు నెక్ట్స్ యూనికార్న్ సెగ్మెంట్

బిజినెస్ డెస్క్: భారత్‌లో ఇప్పుడు కొత్త తరహా డిజిటల్ స్నేహితులు అడుగుపెడుతున్నారు. ఏఐ ఆధారిత వర్చువల్ పెట్స్ (ఏఐ పెట్స్) యువతలో వేగంగా ఆదరణ పొందుతున్నాయి. నగర జీవనంలో పెరుగుతున్న ఒంటరితనం, నిజమైన పెంపుడు జంతువుల బాధ్యతలు తీసుకోలేని పరిస్థితుల్లో ఏఐ పెట్స్ ఒక ప్రత్యామ్నాయంగా మారుతున్నాయి. భావోద్వేగంగా స్పందించడం, మాటలతో ఆడుకోవడం వంటి లక్షణాల వల్ల ఇవి యువతను ఆకర్షిస్తున్నాయి. వీటితో యూజర్లు నిజమైన జంతువును పెంచుకుంటున్న అనుభూతి పొందుతారు. వీటితో కూడా రోజువారీ రొటీన్‌ను ఫాలో అవచ్చు. ఆహారం పెట్టడం, స్నానం చేయించడం, ఆడించడం, నిద్ర షెడ్యూల్ చూసుకోవడం వంటి పనులు చేస్తూ నిజమైన పెంపుడు జంతువును ఆడించినట్లే ఆనందిస్తారు. ఈ పెట్ అప్లికేషన్లలో వినియోగదారులు తమ పెంపుడు జంతువుకు దుస్తులు, ఆభరణాలు కొనుగోలు చేయవచ్చు. నెలకు సగటున రూ. 30 నుంచి రూ. 60 వరకు ఖర్చు చేస్తూ, ఆ ఏఐ పెట్‌ను సంరక్షించడం, శిక్షణ ఇవ్వడం, భావోద్వేగంగా స్పందించేలా నేరి?పంచడం చేస్తున్నారు.

## పెరుగుతున్న మార్కెట్


వర్చువల్ పెట్స్ మార్కెట్ విలువ ప్రస్తుతం సుమారు 150 మిలియన్ డాలర్లని అంచనా. వెంచర్ క్యాపిటలిస్టులు ఈ రంగం 35--40 శాతం వార్షిక వృద్ధితో బిలియన్ డాలర్లకు చేరుతుందని ఊహిస్తూ అందుకు అనుగుణంగా పెట్టుబడులు పెడుతున్నారు. ఈ యాప్‌లు ప్రధానంగా సబ్‌స్క్రిప్షన్లు,ఇన్--యాప్ కొనుగోళ్లు, పెట్ యాక్సెసరీస్ ద్వారా ఆదాయం పొందుతున్నాయి.

## భవిష్యత్తు ఎలా ఉంటుంది?

వాయిస్ ఆధారిత ఇంటరాక్షన్, మల్టీప్లేయర్ ఫీచర్లు, వివిధ లొకేషన్లలో పెట్స్‌ను కలుసుకునే అవకాశాలతో ఈ రంగం మరింత విస్తరిస్తోంది. అయితే ఏఐ పెట్స్ టెక్నాలజీ నిజమైన మానవ సంబంధాల నుంచి మనుషులను దూరం చేస్తుందని సైకాలజిస్టులు హెచ్చరిస్తున్నారు.

## టమాగోచ్చి నుంచి ఏఐ వరకు

వాస్తవానికి డిజిటల్ పెట్స్ కాన్సెప్ట్ కొత్తది కాదు. జపాన్‌లో 1990లలో వచి?చన టమాగోచ్చి వీడియో గేమ్ వర్చువల్ పెట్స్‌కు బాట వేసింది. ఆ తర్వాత 2000లలో టాకింగ్ టామ్, ఫ్రెండ్స్ యాప్స్, విడ్జెట్స్ వంటి అప్లికేషన్లు పాపులర్ అయ్యాయి. ఇప్పుడు ఏఐ టెక్నాలజీతో ఈ వర్చువల్ పెట్స్ మరింత అడ్వాన్స్‌డ్‌గా మారాయి. పాకెట్ పెట్, క్రిప్టో కిట్టీస్, జూమీ వంటి యాప్‌లు యూజర్లు తమ ఊహలకు అనుగుణంగా పెంపుడు జంతువులను సృష్టించుకునే అవకాశం ఇస్తున్నాయి.



# పక్కా ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమే

## తల్లయ్యాక తన ప్రాధాన్యతలు మారాయన్న కరీనా కపూర్

## రోజుకు 8 గంటలు మాత్రమే పని చేస్తానని వెల్లడి

## పక్కా ప్లానింగ్ తో పిల్లల బాధ్యతను మేనేజ్ చేశానన్న కరీనా

## తన భర్త పిల్లలను చూసుకున్నారని వెల్లడి





బాలీవుడ్ టాప్ హీరోయిన్లు దీపికా పదుకొణె, కరీనా కపూర్ ఖాన్ తల్లయ్యాక కెరీర్‌ను, పిల్లల బాధ్యతలను ఎలా బ్యాలెన్స్ చేయాలనే విషయంపై భిన్నమైన అభిప్రాయాలను పంచుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. పని గంటల పరిమితిపై దీపికా చేసిన వ్యాఖ్యలు ఒకెత్తు అయితే, ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమేనని కరీనా చెప్పడం మరో ఎత్తు.

తల్లయ్యాక తన ప్రాధాన్యతలు మారాయని, రోజుకు 8 గంటలు మాత్రమే పని చేస్తానని దీపిక స్పష్టం చేశారు. కొత్తగా తల్లయిన వారికి చిత్ర పరిశ్రమ, కుటుంబం మద్దతుగా నిలవాలని ఆమె కోరారు. అయితే, ఈ నిబంధన వల్ల భారీ ప్రాజెక్టులైన 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్, ప్రభాస్-సందీప్ వంగా 'స్పిరిట్' వంటి సినిమాల నుంచి ఆమె తప్పుకోవాల్సి వచ్చిందని వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు సినిమా మేకింగ్‌లో ఇది ఎప్పుడూ సాధ్యం కాదని విమర్శిస్తున్నారు. మరోవైపు కరీనా స్పందిస్తూ... 'ద బకింగ్‌హామ్ మర్డర్స్' షూటింగ్ కోసం లండన్‌లో 35 రోజులు ఉండాల్సి వచ్చినప్పుడు, పక్కా ప్లానింగ్‌తో పిల్లల బాధ్యతను మేనేజ్ చేశానని చెప్పారు. తను పనిలో ఉన్నప్పుడు భర్త సైఫ్ అలీ ఖాన్ ఇంట్లో పిల్లలతో ఉండి చూసుకున్నారని, ఇద్దరూ ఒకేసారి పని కోసం బయటకు వెళ్లకూడదనే నిబంధన పెట్టుకున్నామని తెలిపారు. షూటింగ్ మధ్యలో విరామం తీసుకుని ఇండియా వచ్చి పిల్లలతో గడిపేలా చిత్ర యూనిట్ సహకరించిందని, అన్నీ ముందుగానే ప్లాన్ చేసుకుంటే ఇబ్బంది ఉండదని ఆమె అభిప్రాయపడ్డారు.

మొత్తానికి, దీపికా 'పని గంటల తగ్గింపు'ను కోరుతుంటే, కరీనా మాత్రం 'పరస్పర అవగాహన, ప్లానింగ్' తో ముందుకు వెళ్లవచ్చని సూచిస్తున్నారు.

# జోరు పెంచిన నయనతార.. మరో క్రేజీ హీరోతో ఛాన్స్!





ప్రతిభతో పాటు అదృష్టం కూడా ఉంటే ఇండస్ట్రీని దశాబ్దాల పాటు ఏలేయొచ్చు అని నిరూపిస్తున్న అతి కొద్ది మంది హీరోయిన్స్ లో నయనతార ప్రథమ స్థానంలో నిలుస్తుంది. సౌత్ లేడీ సూపర్ స్టార్ గా పేరు దక్కించుకున్న ఈమె తమిళ్, మలయాళం, తెలుగు , హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఒకవైపు హీరోయిన్ పాత్రలతో మరొకవైపు ఆధ్యాత్మిక పాత్రలతో మెరిసిన నయనతార.. అటు యాక్షన్ పెర్ఫార్మెన్స్ తో కూడా అదరగొడుతున్న విషయం తెలిసిందే. ఒకవైపు హీరోయిన్గా మరొకవైపు నిర్మాతగా కూడా అడుగులు వేస్తున్న ఈమె.. ఇప్పుడు ఏకంగా టాలీవుడ్ మొదలుకొని బాలీవుడ్ వరకు సీనియర్ స్టార్ హీరోలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. విషయంలోకి వెళ్తే .. ప్రముఖ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈమె.. సరోగసి ద్వారా ఇద్దరు మగ కవల పిల్లలకు జన్మనిచ్చింది. వివాహం తర్వాత ఈమె జోరు మరింత పెరిగిందనే చెప్పాలి. ఇందులో భాగంగానే .. 2023లో షారుక్ ఖాన్ తో కలిసి 'జవాన్' సినిమా చేసి ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. అటు బాలీవుడ్ లో కూడా తన మార్కెట్ ను పెంచుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ ఏడాది మెగాస్టార్ చిరంజీవితో 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా చేసి ఇండస్ట్రీ హిట్ ను తన ఖాతాలో వేసుకుంది అంతేకాదు తాను పెట్టుకున్న కండిషన్స్ అన్నింటిని కూడా పక్కన పెట్టి మరీ ఈ సినిమాను ప్రమోట్ చేసి వార్తల్లో నిలిచింది నయనతార. అయితే అలాంటి ఈమె ఇప్పుడు మరో క్రేజీ హీరో సరసన నటించే అవకాశాన్ని అందుకున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి. ఆయన ఎవరో కాదు బాలీవుడ్ స్టార్ హీరో, కండల వీరుడు సల్మాన్ ఖాన్. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న ఒక బడా ప్రాజెక్టులో నయనతార అవకాశం అందుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక దీనిపై త్వరలోనే అటు చిత్ర బృందం నుండి లేదా ఇటు నయనతార నుండి అధికారిక అనౌన్స్మెంట్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఏది ఏమైనా వయసు పెరుగుతున్నా కూడా నయనతార క్రేజ్ ఏమాత్రం తగ్గట్లేదు.. లేడీ సూపర్ స్టార్ అనే ట్యాగ్ కి తగ్గట్లుగానే స్టార్ హీరోల సినిమాలలో అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతోంది. ఇక ఎంతోమందికి రోల్ మోడల్ గా నిలిచిన నయనతార ప్రతిభతో పాటు అదృష్టాన్ని కూడా మూటగట్టుకొని ఇండస్ట్రీలో స్టార్ హీరోలతో సమానంగా దూసుకుపోతూ ఉండడం విశేషం. ఇక నయనతార ప్రస్తుత సినిమాల విషయానికొస్తే.. ఒకవైపు స్టార్ హీరోల సినిమాలలో హీరోయిన్ గానే కాకుండా.. మరొకవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా అలరిస్తోంది. అందులో భాగంగానే గతంలో వచ్చిన మూకుత్తి అమ్మన్ సినిమాకి సీక్వెల్ గా వస్తున్న మూకుత్తి అమ్మన్ 2లో నటిస్తోంది. ఈ చిత్రానికి ప్రముఖ స్టార్ డైరెక్టర్ సుందర్ సి దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో వరల్డ్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమాలో కూడా అవకాశం అందుకుంది . కన్నడ హీరో యష్ లీడ్రోల్ పోషిస్తున్న ఈ సినిమాలో ఆయనకు సోదరి పాత్రలో యాక్షన్ పర్ఫామెన్స్ తో అదరగొట్టడానికి సిద్ధమయ్యింది నయనతార. అలాగే బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్లో వస్తున్న ఎన్బికె 111 సినిమాలో హీరోయిన్గా అవకాశం అందుకుంది. ఏదిఏమైనా అటు క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఇటు హీరోయిన్ మరొకవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా అలరిస్తోంది.

# రకుల్ ప్రీత్ సింగ్ వేగం అక్కడా తగ్గిందే!





-స్పైడర్- రిలీజ్ ముందు వరకూ రకుల్ ప్రీత్ సింగ్ టాలీవుడ్ లో ఎంత బిజీగా ఉండేదో చెప్పాల్సిన పనిలేదు. వరుసగా స్టార్ హీరోల సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడిపేది. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు తెలుగు అవకాశాలు అందుకుంది. కానీ -స్పైడర్- రిలీజ్ అనంతరం సీన్ మారింది. అప్పటి నుంచి అవకాశాలు తగ్గాయి. అలాగని పూర్తిగా అవకాశాలే లేకుండా పోలేదు. ఏదో సినిమాలో ఛాన్స్ అందుకుని టచ్ లో ఉండేది. కానీ బాలీవుడ్ లో రీలాంచ్ అయిన తర్వాత మాత్రం తెలుగు సినిమాల్ని లైట్ తీసుకుంది. ఆ సమయంలో వచ్చిన టాలీవుడ్ అవకాశాలు కూడా కాదంది. కానీ అనూహ్యంగా బాలీవుడ్ అవకాశాలతో బిజీ అయింది. ఎంతలా అంటే ఊపిరి సలపనంతగా సినిమాలు చేసింది. ఇదే సమయంలో వరుసగా కోలీవుడ్ లో కూడా అవకాశాలు ఊపందుకున్నాయి. దీంతో తమిళ, హిందీ భాషల్ని బ్యాలెన్స్ చేసి కెరీర్ ని ముందుకు తీసుకెళ్లింది. దాదాపు కెరీర్ మొత్తంలో ఇప్పటి వరకూ 18 హిందీ సినిమాలు చేసింది. -యారియాన్- బాలీవుడ్ అరంగేట్రం చేసింది. అటుపై -అయ్యారీ-, - దే దే ప్యార్ దే- లో నటించింది. ఈ సినిమా అమ్మడికి బాలీవుడ్ లో మంచి బ్రేక్ ఇచ్చింది. అనంతరం -మర్జావాన్-, -షిమ్లా మిర్చి-, -సర్దార్ కా గ్రాండ్‌సన్,- అటాక్: పార్ట్ 1-, -రన్‌వే 34-, -కట్‌పుట్లీ-, -డాక్టర్ జి,- -థాంక్ గాడ్-, -ఛత్రీవాలీ-, -ఐ లవ్ యు-, -హిందుస్థానీ 2-, - మేరే హస్బెండ్ కీ బీవీ- , -దే దే ప్యార్ దే 2- లో నటించింది. అయితే బాలీవుడ్ లో రకుల్ ప్రీత్ సింగ్ వేగం బాగా తగ్గింది. ప్రస్తుతం అమ్మడి ఖాతాలో ఒకే ఒక్క ప్రాజెక్ట్ ఉంది. -పతి పత్నీ ఔర్ వో 2- లో నటిస్తోంది. ఈ సినిమా మినహా కొత్త ప్రాజెక్టులు వేటికి అమ్మడు సైన్ చేసింది లేదు. ఈ సినిమా కూడా గత ఏడాది కమిట్ అయిన చిత్రం. కొత్త ఏడాదిలో ఎలాంటి కథలు విన్నట్లు బాలీవుడ్ లో ప్రచారం కూడా జరగలేదు. దీంతో ఉత్తరాదిన రకుల్ హవా తగ్గిందా? అన్న ప్రచారం ఊపందుకుంది. అటు భర్త జాకీ భగ్నానీ కూడా ఆర్థిక సంక్షోభంలో ఉన్న సంగతి తెలిసిందే. వరుస ఫ్లాప్ లతో పూజ ఎంటర్ టైన్ మెంట్స్ నష్టాల్లో కూరుకుపోయింది. దీంతో ఉన్న ఆస్తులు కూడా అమ్మాల్సి వచ్చింది. ఈ సమయంలో రకుల్ సినిమాలు కొంత కాలం పాటు ఫ్యామిలీకి అండగా నిలిచాయి. కానీ ఇప్పుడు ఆమెకు అవకాశాలు తగ్గడం మరింత ప్రతికూల పరిస్థితులకు దారి తీసే అవకాశం ఉంది.

# పెరగనున్న కిచెన్ బడ్జెట్..




**గ్యాస్ బండ మాత్రమే కాదు వంటనూనె ధరలు కూడా మండే అవకాశం..?**

అమెరికా ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం అటు ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలపైన స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఇప్పటికే ప్రపంచ మార్కెట్ల పైన దీని ప్రభావం స్పష్టంగా చూడవచ్చు. ప్రపంచంలోనే అత్యంత బిజీ ఓడరేవులైనటువంటి గల్ఫ్ దేశాలకు చెందిన పలు ఓడరేవులు మూతపడుతున్నాయి. ఇరాన్ చేస్తున్న దాడుల కారణంగా నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో భారత్ చైనా వంటి దేశాలు తీవ్రమైన ఇంధన కొరత ఎదుర్కొనే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం అటు ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలపైన స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఇప్పటికే ప్రపంచ మార్కెట్ల పైన దీని ప్రభావం స్పష్టంగా చూడవచ్చు. ప్రపంచంలోనే అత్యంత బిజీ ఓడరేవులైనటువంటి గల్ఫ్ దేశాలకు చెందిన పలు ఓడరేవులు మూతపడుతున్నాయి. ఇరాన్ చేస్తున్న దాడుల కారణంగా నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో భారత్ చైనా వంటి దేశాలు తీవ్రమైన ఇంధన కొరత ఎదుర్కొనే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు అరేబియా సముద్రంలో అత్యంత కీలకమైనటువంటి సముద్ర మార్గాల్లో తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్న నేపథ్యంలో నౌకలు నడవడం లేదు. . దీంతో తాజాగా ప్రపంచ సరఫరా వాణిజ్యం పైన దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే వంట గ్యాస్ ధరలు భారీగా పెరిగిపోయాయి. దీనికి తోడు ఇప్పుడు వంట నూనెల ధరలు కూడా సామాన్యులకు షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఇరాన్ అమెరికా యుద్ధ ప్రభావంతో ప్రపంచ సరుకు రవాణా వ్యవస్థలు తీవ్ర అంతరాయానికి గురవుతున్నాయి. దీనివల్ల భారత్ దిగుమతి చేసుకునే అనేక వస్తువులు తీవ్ర అంతరాయానికి గురవుతున్నాయి. ఇందులో వంటనూనెను ప్రత్యేకంగా చెప్పవచ్చు. మనదేశంలో సన్ ఫ్లవర్ నూనె ఎక్కువగా మధ్య ఆసియా, ఉక్రెయిన్, తూర్పు యూరప్ దేశాల నుంచి ఎక్కువగా దిగుమతి అవుతుంది. ముఖ్యంగా అరేబియా సముద్రం ద్వారా మాత్రమే ఈ సరుకు రవాణా ఎక్కువగా జరుగుతుంది. తాజా యుద్ధ వాతావరణం నేపథ్యంలో నౌకలు తిరిగే మార్గాలు మూసివేశారు. ఫలితంగా వంటనూనెల ధరలు దేశీయ మార్కెట్లో భారీగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వంట నూనెల్లో ఎక్కువగా వాడేది సన్ ఫ్లవర్ నూనె దీని ధర ప్రస్తుతం గడచిన వారంలో 20 రూపాయలు పెరిగింది. ప్రస్తుతం సన్ ఫ్లవర్ నూనె ధర 150 రూపాయల నుంచి 170 రూపాయలకు చేరుకుంది. అదే సమయంలో పామాయిల్ ధర కూడా ఒక లీటర్ పైన 20 రూపాయలు పెరిగింది. రాబోయే రోజుల్లో వంట నూనెల ధరలు మరింత పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వంట నూనెలు ఎక్కువగా విదేశాల నుంచి దిగుమతి అవుతున్న నేపథ్యంలో ఈ పరిస్థితి తలెత్తింది అని చెప్పవచ్చు. మన దేశం నుంచి ఎక్కువగా గల్ఫ్ దేశాలకు ఎగుమతి అయ్యే వస్తువుల విషయంలో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ఎక్కువగా గల్ఫ్ దేశాలకు ఎగుమతి అయ్యే ఆహార వస్తువులు భారతదేశానికి చెందిన ప్రముఖ నౌకాశ్రయాలలో నిలిచిపోయాయి, దీని ప్రత్యక్ష ప్రభావం అటు మాంసం పరిశ్రమ, వ్యవసాయ ఉత్పత్తులు, పౌల్ట్రీ పరిశ్రమ, అలాగే పలు ఇంజనీరింగ్ పరికరాలు, ఎలక్ట్రానిక్స్, వస్త్ర పరిశ్రమ పైన నేరుగా ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తోంది. మన దేశానికి చెందిన ఫార్మా రంగానికి కూడా గల్ఫ్ దేశాలు అతిపెద్ద మార్కెట్ అని చెప్పవచ్చు. ఇరాన్ అమెరికా యుద్ధం కారణంగా దీని ప్రభావం స్పష్టంగా ఫార్మా రంగం పైన కూడా కనిపిస్తోంది.

# జక్కన్న 'వారణాసి'..

## ఫస్ట్ ఇండియన్ మూవీ అవుతుందా?





దర్శకధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి, టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్ లో తెరకెక్కుతున్న వారణాసి మూవీపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ చరిత్రలో నెవ్వర్ బిఫోర్ అనేలా సినిమా రూపొందుతుందని తెలుస్తోంది. తాజాగా వారణాసి.. ఓ విషయంలో ఫస్ట్ ఇండియన్ మూవీగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. నిజానికి వారణాసిపై మంచి అంచనాలు నెలకొనగా.. థియేట్రికల్ రైట్స్ కు భారీ డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది సినిమా రిలీజ్ కానుండగా.. ఇప్పటి నుంచే పెద్ద ఎత్తున ఆఫర్స్ వస్తున్నాయని సమాచారం. ఓవర్సీస్ రైట్స్ కోసం ఒక ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ దాదాపు రూ.160 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. చాశ్రీంశీ అందులో నిజమెంతో తెలియదు కానీ.. నెట్టింట ప్రచారం మాత్రం జరుగుతోంది. ఒకవేళ ఆ డీల్ ఖరారైతే, ఓవర్సీస్ రైట్స్ రూపంలోనే అంత భారీ మొత్తాన్ని అందుకున్న తొలి భారతీయ సినిమాగా వారణాసి రికార్డు సృష్టించే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే సమయంలో ఇంకా ఓవర్సీస్ రైట్స్ ఆఫర్ పై వారణాసి మేకర్స్ డిసైడ్ అవ్వలేదని వార్తలు వస్తున్నాయి. నిజానికి ఒక సినిమాపై ఆసక్తి పెరగడానికి ట్రైలర్ లేదా టీజర్ కారణమవుతుంది. కానీ వారణాసి విషయంలో మాత్రం టైటిల్ గ్లింప్స్ విడుదలతోనే భారీ చర్చ మొదలైంది. దర్శకుడు రాజమౌళి తన ప్రత్యేక శైలిలో కథ రేంజ్ తో పాటు సినిమా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ గ్లింప్స్ ను రూపొందించడంతో ప్రేక్షకుల్లో ఓ రేంజ్ లో అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ఓవర్సీస్ భారీ ఆఫర్ కు ఆ గ్లింప్సే కారణమని చెప్పాలి. ఇక సినిమా విషయానికొస్తే.. ఫాంటసీ మైథలాజికల్ జోనర్ లో తెరకెక్కుతున్న మూవీలో మహేష్ బాబు భిన్నమైన పాత్రలో కనిపించబోతున్నారు. ముఖ్యంగా ఆయన రాముడి రూపంలో కనిపించే సన్నివేశాలు సినిమాలో కీలకంగా ఉంటాయని ప్రచారం జరుగుతోంది. ఇది మహేష్ కెరీర్ లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్ అని చెప్పాలి. ఆయనతోపాటు బాలీవుడ్ స్టార్ హీరో ప్రియాంక చోప్రా కీలక పాత్ర పోషిస్తున్నారు. మందాకినిగా కనిపించనున్నారు. మాలీవుడ్ నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ విలన్ కుంభ పాత్రలో నటిస్తున్నారు. ఆస్కార్ అవార్డు విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సంగీతం అందిస్తున్నారు. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్ పై కేఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. కథ, విజువల్స్, యాక్షన్ ఎపిసోడ్స్ అన్నీ ఇంటర్నేషనల్ లెవెల్ లో ఉండేలా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వారణాసి చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని నిర్మాతలు టార్గెట్ పెట్టుకున్నారు. ముఖ్యంగా 120కి పైగా దేశాల్లో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు.

PRINTED. "EDITOR... PUBLISHED AND OWNED BY : P. JAYARAJU PRINTED AT. SMILE GRAPHICS & PRINTERS 41-289– 2 KOTHAPETA KURNOOL (Dist) ANDHRA PRADESH PUBLISHED FORM : PERUMALA JAYARAJU 5 – 40 MILITARY COLONY NANDANAPALLE. Dist.KURNOOL. ANDHRA PRADESH 518452: EDITOR : P. JAYARAJU : RNI No.APTEL/2018/76727 Cell No. 9849366709 Email : perumalajayaraju123@gmail.com

